TARAJYOTHI TELUGU DAILY

తారాజ్యోతి

తెలుగుదిన పత్రిక

చీఫ్ ఎడిటర్ : డాక్టర్ జె.బి.ఎల్

సంపుటి : 01 సంచిక : 271 పేజిలు : 12, వెల రూ. 6

శనివారం - 03 - అక్టోంబర్ - 2026

కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
- ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.

ఢిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీలో స్మార్ట్ ట్రాఫిక్‌కు కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో మిగతా 2లో

సీఈసీని తక్షణమే తొలగించాలి

- సీఈసీపై ఒత్తిడి తెస్తున్నందుకు బాధ్యత వహిస్తూ ప్రధాని రాజీనామా చేయాలి
- ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి
- తొలగించిన ఓటర్ల పేర్లను మళ్లీ జాబితాలో చేర్చాలి
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానం

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) అంశంలో పారదర్శకతకు తూట్లు పొడిచి, ఓటర్ల ప్రాథమిక హక్కును హరించేలా వ్యవహరిస్తున్న ప్రధాన ఎన్నికల మిగతా 2లో

రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35..
ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు..

- ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.
- కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు.

ఏపీలోని రైతు బజార్లలో ఉల్లిపాయలను కిలో రూ.35లకు అందించే కార్యక్రమాన్ని బుధవారం తమ ప్రభుత్వం చేపట్టిందని

ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఇవాళ విజయవాడలోని ఏపీసీ కాలనీ రైతు బజార్‌లో ఉల్లిపాయల పంపిణీని మిగతా 2లో

స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాటం 'సాగరహారం'

సింగరేణి కార్మికుల హక్కులను కాలరాయొద్దు

తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూర్తైంది.

స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు.

తెలంగాణ స్వరాష్ట్రం కోసం నగరంలోని హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగహారానికి నేటితో 14 ఏళ్లు పూర్తైంది. ఈ సందర్భంగా మిగతా 2లో

అవసరమైన న్యాయ సహాయం
పార్టీ నుంచి అందిస్తాం

వైఎస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు

- వైయస్ జగన్‌ను కలిసిన లంకపల్లి రైతులు
- 600 ఎకరాల లంక భూముల వ్యవహారంపై ఫిర్యాదు
- తమకు న్యాయం జరిగేలా అండగా నిలవాలని విజ్ఞప్తి
- కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు.

తాడేపల్లి : కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని మిగతా 2లో

అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?

- చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.
- మంగళవారం రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు.
- "దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జీని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే.

ప్రొద్దుటూరు: చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

ఉద్యోగులకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ

- పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి.. 60 వేల మందికి పట్టాలు ఇచ్చాం: సీఎం చంద్రబాబు
- ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- వర్చువల్ కోర్సులతో స్కిల్స్ పెంచుకోవాలని సూచన
- తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వద్దని ఆదేశాలు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచన
- 'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని తెలిపారు.
- 130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు.

'నేడు ఇంతమంది ముఖాల్లో నవ్వులు చూస్తున్నా. నా జీవితంలో ఈరోజును తప్పకుండా గుర్తు పెట్టుకుంటా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదల పట్టాల పండుగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట మిగతా 2లో

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే

- 70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
- సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు.

70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ మిగతా 2లో

ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం



- టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయం అవసరమన్న విజయసాయి
- విశాఖ రాజధాని విషయంలో జగన్ యూటర్న్ తీసుకున్నారని విమర్శ
- అమరావతే ఏపీకి రాజధాని అని వ్యాఖ్య
- అమరావతిని కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని సూచన
- లిక్కర్ కుంభకోణంతో తనకు సంబంధం లేదని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కేవలం కమ్మ, క్రైస్తవ సామాజిక వర్గాలకే పరిమితమైందని, ఈ రెండు కుటుంబ పార్టీలకు ప్రత్యామ్నాయం అవసరమని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖ పట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ, వైసీపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేరకపోయినా మిగతా 2లో

మంచిపేరొచ్చినా.. చెడ్డ పేరొచ్చినా ఉద్యోగుల వల్లే

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలి

- ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు
- పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు.
- ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
- ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు.
- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు.
- ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు.
- ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. ఆపై కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగులే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతినిధులని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేది అధికారులే అని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చినా.. చెడ్డపేరు వచ్చినా అది ప్రభుత్వ ఉద్యోగుల వల్లే అని సీఎం అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.944 కోట్లతో పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా ఉద్యోగులు పనిచేయాలని సూచించారు. మిగతా 2లో

రాహుల్ జేజమ్మ దిగివచ్చినా మోదీని ఓడించలేరు

- విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- 'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.
- ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.

'ఏ సర్వేలో చూసినా ప్రధాని మోదీని ఢీకొట్టే వారే లేరు. ఇంకా పుట్టలేదు. రాహుల్‌గాంధీ కాదు కదా.. ఆయన జేజమ్మ దిగి వచ్చినా మోదీని ఓడించలేరు' అని ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంగా విఫలమైన కాంగ్రెస్ అసహనంతో కేంద్ర ఎన్నికల సంఘంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. మిగతా 2లో

కీలక నిర్ణయాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లో ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురానున్నారు. ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అందుబాటులోకి తెస్తారు. అంబులెన్సులు, అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించనున్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలను టెక్నాలజీతో గుర్తించనున్నారు.

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

రబీ సీజన్ కు పంటల మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం

2027-28 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి ఆరు రబీ పంటలకు కనీస మద్దతు ధరలను (మీఎస్పీ) పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది

కుసుమకు అత్యధికంగా క్వింటాల్‌కు రూ.675, ఆవాలు-రాప్‌సీడ్‌కు రూ.413 చొప్పున పెంచింది

మసూర్ పప్పుకు రూ.390, బార్లీ కి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 పెంపు లభించింది

పెరిగిన ధరలతో గోధుమ మీఎస్ రూ.2,610, శనగ రూ.5,958, మసూర్ రూ.7,390, ఆవాలు రూ.6,613, కుసుమ రూ.7,215, బార్లీ రూ.2,286కు చేరింది

రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యమని కేంద్రం వెల్లడి

గ్రీన్ ఎనర్జీ కారిడార్-3కు కేంద్ర కేబినెట్ ఆమోదం

రూ.1,86,405 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ పథకం ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 135 గిగావాట్ల వరకు పునరుత్పాదక విద్యుత్‌ను గ్రిడ్‌లోకి అనుసంధానం

50 గిగావాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు

2032-33 ఆర్థిక సంవత్సరం నాటికి పథకాన్ని పూర్తి చేయాలని లక్ష్యం

కేంద్ర ఆర్థిక సాయం రూ.54,082 కోట్లు

విద్యుత్ ప్రసార ఖర్చులను తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం పెంచేందుకు ఈ పథకం దోహదం

సీఈసీని తక్షణమే తొలగించాలి

కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని, సీఈసీపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి?చనుడు, ఎన్నికల్లో ఓట్ల ఫిక్సింగ్ జరిగిందని ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షాలు సైతం రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తీర్మానించింది. పలు రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని, ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన 13.30 కోట్ల ఓటర్ల పేర్లను మళ్లీ చేర్చాలని డిమాండ్ చేసింది. తమ అర్హతను తామే నిరూపించుకోవాల్సిన భారాన్ని పౌరులపై మోపుతూ, పారదర్శకమైన రక్షణలు లేకుండా హడావిడిగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సీడబ్ల్యూసీ తీవ్రంగా ఆక్షేపించింది. ఎన్నికల సంఘం పనితీరుతోపాటు ఎస్ఐఆర్ వివాదంపై చర్చించడానికి సీడబ్ల్యూసీ మంగళవారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో సమావేశమైంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, జైరాం రమేశ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జిలు, ముఖ్యమంత్రులతోపాటు పలువురు కీలక నాయకులు హాజరయ్యారు.దేశంలో ఎన్నికల ప్రక్రియను ఓ క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తున్నారని సీడబ్ల్యూసీ ఆగ్రహం వ్యక్తంచేసింది. బీజేపీ పాలనలో జరుగుతున్న ఓట్ల చోరీపై కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని ప్రజల వద్దకు, అంతిమంగా ప్రతి వేదికకూ తీసుకెళ్లనున్నట్లు గుర్తు చేసింది. బిహార్‌లో ఓటర్ అధికార్ యాత్ర, కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాలలో ఓటర్ల జాబితాల్లో అవకతవకలను బహిర్గతం చేస్తూ రాహుల్ గాంధీ నిర్వహించిన మీడియా సమావేశాల గురించి ప్రస్తావించింది. .

ఏపీలో కమ్మ, క్రైస్తవ సామాజికవర్గాలదే అధికారం

ఈ రెండు పార్టీలు కేంద్రాన్ని ప్రశ్నించవని, కేవలం పదవుల కోసమే పనిచేస్తాయని ఆరోపించారు.చంద్రబాబు తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయడానికి, జగన్ తన కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి తీసుకురావడానికే ప్రాధాన్యత ఇస్తారని సాయిరెడ్డి విమర్శించారు. గత 12 ఏళ్లలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల అప్పు తప్ప ఒక్క కొత్త ప్రాజెక్టు గానీ, యువతకు ఉద్యోగాలు గానీ రాలేదని అన్నారు. ఒక పార్టీకి కుల పిచ్చి, మరో పార్టీకి మత పిచ్చి పట్టుకుందని దుయ్యబట్టారు. తాను పెట్టబోయే కొత్త పార్టీ అధికారంలోకి వచ్చినా తాను సీఎం కాబోనని, అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.రాజధాని మార్పు అవివేకమని, అమరావతిని అన్ని కులాలు, మతాల రాజధానిగా అభివృద్ధి చేయాలని తాను కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. విశాఖను రాజధాని చేస్తామని చెప్పి మాట తప్పిన వైసీపీ... ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మావిగన్' అంటూ జగన్ ఇప్పుడు యూటర్న్ తీసుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు.లిక్కర్ స్కామ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, రాజ్ కెశిరెడ్డి వల్లే ఆ వ్యవహారం జరిగిందని విజయసాయి రెడ్డి తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి తనను జగన్ వద్ద విలన్‌గా చిత్రీకరించి పార్టీకి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కుట్రలతో తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే కొత్త పార్టీ పేరును ప్రకటించి, ఆ తర్వాత పాదయాత్ర చేపడతానని ఆయన వెల్లడించారు. నా రాజకీయ జీవితంతో ఎంతో ముడిపడిఉన్న ఉత్తరాంధ్ర ప్రజలను మీడియా మిత్రుల ద్వారా కలుసుకోవడం చాలా సంతోషం. ఉత్తరాంధ్ర అంటే నాకు ఒక ఎమోషన్. ఇక్కడ నేను నివాసం కూడా ఏర్పాటు చేసుకున్నాను. ఉత్తరాంధ్ర అన్నది.. నా హృదయంలో, నా జీవితంతో ముడిపడి ఉంది. ఈరోజు వైసీపీ, టీడీపీలు కాకుండా, మూడో ప్రత్యామ్నాయం ఎందుకు అవసరం అన్న దానిపై నేను గతంలో రెండు ప్రెస్ మీట్స్ లో మాట్లాడాను.

రాహుల్ జేజమ్మ దిగివచ్చినా మోదీని ఓడించలేరు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నప్పటికీ.. ఆయనలో మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఈటల మీడియాతో మాట్లాడారు. సర్‌పై ఉద్యమంతో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కానుందని అన్నారు. ప్రధాని మోదీ కల అయిన 'కాంగ్రెస్ ముక్త భారత్'ను రాహుల్‌గాంధీ నిజం చేయబోతున్నారని ఎంపీ అర్వింద్ అన్నారు. గెలవడం చేతకాక.. రాజ్యాంగ వ్యవస్థలపై రాహుల్ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఈసీపై ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సుగ్లాంపల్లి 132కే వీస్ స్ సబ్‌స్టేషన్ ముందు బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

అప్పుడు అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా?

రాచమల్లు ప్రొద్దుటూరులో మీడియాతో మాట లాడారు. వంగవీటి మోహన్ రంగాను చంపింది ఎవరు? అన్ని వేళ్లు బాబు వైపు చూపించలేదా? అని అన్నారు."దస్తగిరి మాటలు ఎల్లో మీడియాలో బ్యానర్ ఐటమ్‌లు. మల్లెల బాబ్జీని చంపించింది ఎవరు? పింగళి దశరథరామ్‌ను చంపించింది ఎవరు? శవాల మీద రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర రాజకీయాలు చేసేది బాబే. పచ్చి అబద్ధాలు ప్రచారం చేసి రాజకీయ పబ్బం గడుపుకోవడంలో చంద్రబాబు దిట్ట. దస్తగిరి, సునీల్ యాదవ్‌తో చౌకబారు మాటలు మాట్లాడిస్తున్నది సునీత కాదా? వివేక హత్య అంతి లాభం చంద్రబాబు, టీడీపీకే వివేక హత్య విషయంలో చంద్రబాబుకు ఎంత లాభపడాలో సునీత అంత లాభపడుతున్నారు" అని తెలిపారు. దస్తగిరి, సునీల్ యాదవ్ మీద సునీతకు ఎందుకు ఇంత ప్రేమ అని ప్రశ్నించారు. తండ్రిని హత్య చేసిన వారికి శిక్షపడాలన్న కోరిక సునీత ఉందా? అని అన్నారు.సంపద సృష్టిస్తానని చెప్పి ఇప్పుడు ప్రజలకు చంద్రబాబు అప్పులు పంచుతున్నాడని రాచమల్లు అన్నారు. "డీఎస్సీలో ఉద్యోగాలను అమ్ముకుంటున్నాడు. సూపర్ సిక్స్ సంక్షేమాన్ని ఇళ్లకే పంపుతానని సూపర్‌గా మోసం చేస్తున్నాడు. ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించి..ఇప్పుడు వాళ్లందర్నీ రోడ్డుకీడ్చాడు. రైతులకు తేనెపూసిన మాటలు చెప్పాడు...ఇప్పుడు రైతులు కరువు కోరల్లో చిక్కి శల్యమవుతున్నాడు.వీటన్నిటినీ డైవర్ట్ చేయడానికి ఏదో ఒక అబద్ధాన్ని తెరమీదకు తెస్తాడ. వాటిలో టీవీ సీరియల్స్‌లా అంతులేని కథలా వివేకా హత్య, లిక్కర్ కేసులు ఆయన తెరమీదకు తెస్తాడు. ఈ రెండు కేసులకు చంద్రబాబు రాజకీయ జీవితం సమాప్తం అయ్యే వరకూ ముగింపు ఉండదు.

సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే

భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.'భగవంతుడు ఉండేదే లోక కళ్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు కూడా ప్రధాని మోదీని ఎంతగానో ప్రశంసిస్తున్నారని భానుప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.

ఆసియా క్రీడల్లో ఈషా సింగ్‌కు వెండి పతకం.. సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

ఆసియా క్రీడాల్లో ఈరోజు(సోమవారం) జరిగిన ఫైనల్ పోరులో టై బ్రేకర్‌లో చైనా షూటర్ జియావో చేతిలో ఈషా సింగ్ ఓడిపోయింది. స్వర్ణం కోసం చివరి వరకు పోరాడిన ఈషా.. టై బ్రేకర్‌లో మాత్రం 2-3 తేడాతో పరాజయం పాలై.. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో మొత్తం ఆరు షూటాఫ్‌లను ఈషా సింగ్ ఎదుర్కొంది. ఇందులో నాలుగు సిల్వర్, బ్రాంజ్ కోసం జరిగిన పోరు కాగా.. మరో రెండు షూటాఫ్‌లు స్వర్ణం కోసం జరిగాయి. అయితే ఒక్క షాట్ తేడాతో స్వర్ణాన్ని చేజార్చుకున్న ఈషా సింగ్.. వెండి పతకంతో సరిపెట్టుకుంది.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణపై ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్యన ఎక్స్‌లో ట్వీట్-రీట్వీట్‌లు సాగాయి. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని రాజ్‌దీప్ సర్దేశాయి ఎక్స్‌లో పేర్కొంటూ.. మన్మోహన్ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తించడం సంతోషమేనని, అయినప్పటికీ ఆయన పేరుతో యూనివర్సిటీ లేదా కళాశాల ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ ఎక్స్ ఖాతాకు ట్యాగ్ చేశారు.దీనిపై సీఎం స్పందిస్తూ.. తాము ఇప్పటికే రాష్ట్రంలో 2025 డిసెంబరు 2న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ప్రారంభించామని తెలిపారు. ఎర్త్ సైన్స్, మైనింగ్, పర్యావరణ రంగంలో విద్యార్థులకు యూజీ, పీజీ కోర్సులు అందించే దేశంలోనే తొలి యూనివర్సిటీ ఇదేనని పేర్కొన్నారు. మీరు ఈ సారి తెలంగాణకు వచ్చినప్పుడు ఈ యూనివర్సిటీని సందర్శించాలని ఆహ్వానిస్తూ.. రాజ్‌దీప్ ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఇవాళ ఉదయం ఆయన పయనమయ్యారు. ఇవాళ, రేపు రెండు రోజుల పాటు సాగనున్న ఈ పర్యటనలో ఆయన రాజకీయ, పరిపాలనా సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో ఇవాళ సాయంత్రం 5:30 గంటలకు అసోంకు చెందిన ఓ టీవీ, పత్రికా సంస్థ నిర్వహించే కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారు. అనంతరం రేపు ప్రతిష్టాత్మకంగా జరగనున్న కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాధికార కమిటీ జఔజ సమావేశంలో పాల్గొననున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ పని తీరు, ూ×= పై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సీడబ్ల్యూ సీ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసీ పని తీరుపై వెల్లువెత్తుతున్న అభ్యంతరాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సీఈసీ విషయంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికలు తదితర అంశాలపై ఈ సమావేశంలో పార్టీ చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై ఉత్కంఠ:

ఈ పర్యటనలో భాగంగా ఏఐసీసీ పెద్దలతోనూ రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ భేటీలో టీ కాంగ్రెస్?లో తాజా పరిణామాలు, ప్రభుత్వ పనితీరు, అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అయితే నామినేటెడ్ పదవుల భర్తీ, మంత్రి వర్గ విస్తరణ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు విషయంలో పార్టీ పెద్దలతో చర్చించే చాన్స్ ఉందని తెలుస్తోంది. సీఎం హస్తిన పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోని ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

పలువురు మంత్రులతో భేటీ!:

కేవలం రాజకీయ వ్యవహారాలకే పరిమితం కాకుండా రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా సీఎం ఈ టూర్?లో దృష్టి సారించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి పెండింగ్ నిధులు, విభజన హామీలు, ఆయా ప్రాజెక్టులకు అనుమతులపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.తనకు ప్రకటించిన ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు పురస్కారాని స్వీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. నీలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాని స్వీకరించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున కార్యక్రమాలతోపాటు రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారాని ప్రదానం చేశారు. అవార్డు కింద రూ. లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించారు. ఈ పురస్కారం అందుకున అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను స్మరించుకునారు. ఐదు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ కోసం పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునారని చెప్పారు.

ఉద్యోగులకు నిరంతర నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

నిలబెట్టుకుందని తెలిపారు. మిత్రులు పవన్ కల్యాణ్, మోదీతో కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. నేడు అభివృద్ధి, సంక్షేమంలో జెట్ స్పీడుతో ముందుకు సాగుతున్నామన్నారు. విశాఖ, మంగళగిరి, నేడు విజయవాడలో ఇన్ని వేల మందికి పట్టాలు ఇవ్వడం జీవితంలో మరచిపోనని అన్నారు. అరవై వేల మందికి పట్టాలు ఇచ్చామన్నారు. రిజిస్ట్రేషన్ విలువ రూ.19 వేల కోట్లు కాగా.. మార్కెట్ విలువ రూ.52 వేల కోట్లని వెల్లడించారు.

అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టాం..

130 చ.గ లు యావరేజ్‌ను ఇచ్చామని, సరాసరి కోటి నుంచి రెండు కోట్ల ఆస్తిని అప్పగించామని సీఎం తెలిపారు. అందుకే పేదలకు పట్టాభిషేకమని పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. యాభై, అరవై ఏళ్ల కలను సాకారం చేశామన్నారు. నిన్నటి వరకు ఆస్తి ఉన్నప్పటికీ దానిని ఉపయోగించే పరిస్థితి లేదని.. ఇప్పుడు పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పేదల సంతోషమే నిజమైన అభివృద్ధి అని చెప్పుకొచ్చారు. 'ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వారికి పట్టాలు ఇచ్చాం.. ఇందుకు కృషి చేసిన మీ ఎమ్మెల్యేలు, అధికారులకు మీరు కృతజ్ఞత చెప్పాలి. ఎన్నికలలో మేము సుపరిపాలన అందిస్తామని చెప్పాం. మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం' అని అన్నారు.

అమ్ముకోవద్దు.. కాపాడుకోండి

ఐదేళ్ల విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని ముఖ్యమంత్రి అన్నారు. కూడు, గూడు, గుడ్డ పేదలకు ఇవ్వాలని అన్న ఎన్టీఆర్ మొదలు పెట్టారని.. అదే విధానాన్ని తాము అమలు చేసి పేదల గుండెలో ఆనందాన్ని నింపామని చెప్పారు. అబ్జక్షన్ లేని భూములను పేదలకు ఇవ్వాలని నిర్ణయించి అమలు చేశామన్నారు. 'ఇది వారసత్వ హక్కు.. మీరు అమ్ముకోవద్దు.. కాపాడుకోండి' అని సూచించారు. పేదలు శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని ఆనందంగా జీవించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలను సులభతరం చేశామని చెప్పారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇటువంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

రాజముద్రతో మీ ఆస్తులు మీకిచ్చాం..

2019-24 మధ్య ప్రభుత్వమే భూవివాదాలను ప్రోత్సహించిందని చంద్రబాబు విమర్శించారు. ప్రజల ఆస్తులపై వారి ఫొటోలు పెట్టుకున్నారని వైసీపీపై మండిపడ్డారు. 'కూటమి ప్రభుత్వంలో నా ఫొటో లేదు, నా మిత్రుడు పవన్ కల్యాణ్ ఫొటో లేదు. కేవలం ప్రభుత్వం రాజముద్రతో మీ ఆస్తులు మీకు ఇచ్చాం' అని వెల్లడించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ఆస్తులు కొల్లగొట్టాలని చూశారని ఆరోపించారు. కీలుబొమ్మల్లాగా ప్రజలను ఆడించాలని చూస్తే ప్రజలు వారికి బుద్ధి చెప్పారన్నారు. తాము ఆ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని.. పేదల ఆస్తులకు భద్రత, భరోసా కల్పించామని చెప్పారు. రూపాయి కూడా లేకుండా ఉచిత రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు.

వేగంగా అభివృద్ధి పనులు..

రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని సీఎం తెలిపారు. అన్ని రహదారుల నిర్మాణం చేశామని, ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని అన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు నీరు ఇచ్చామని.. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేస్తున్నామని చెప్పారు. వైసీపీ గొడ్డలి పార్టీ పట్టిసీమకు అడ్డుపడితే... తాము కట్టి చూపామన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్దకు 490 టీఎంసీల నీరు గోదావరి నుంచి మళ్లించామన్నారు. ఈ ఏడాది వర్షాలు లేవని.. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగు, తాగు నీరు ఇచ్చామని తెలిపారు. 14 వందల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వెళుతున్నాయని, వంద టీఎంసీల నీరు తెస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు.

ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

'మీకు హామీ ఇస్తున్నా.. పోలవరం పూర్తి చేస్తాం... నీటిని కృష్ణా డెల్టా, రాయలసీమకు మళ్లిస్తాం. కొంతమంది స్వార్థపరులు వారు బాగుంటే చాలు అనుకుంటారు. మేము అందరూ బాగుండాలని, ఆనందంగా ఉండాలని కోరుకుంటాం. గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణ రాష్ట్రాలకు నీటి కొరత ఉండదు. భవిష్యత్తులో 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కృష్ణా పుష్కరాల సమయానికి గోదావరి, కృష్ణా నీరు పుష్కలంగా మనకి వస్తాయి. అభివృద్ధి, సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు. పేదలకు ఆదాయ మార్గాలు చూపి జీవన ప్రమాణాలు పెంచాలి. రేపు ఉదయం ఆరు గంటలకే గుడ్ మార్నింగ్ చెప్పి పెన్షన్ అందిస్తాం. ఉద్యోగులకు ఆలస్యం అయినా.. పెన్షన్‌దారులకు ఆలస్యం చేయకుండా అందిస్తున్నాం. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగింది. భవిష్యత్తులో ఏసీ బస్సులే కొంటాం.. పేదలు అందులోనే ప్రయాణం చేయాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిరంతరం కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలు పెంచేందుకు ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందిస్తున్న సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్య శిక్షణ, అన్న క్యాంటీన్లు, పట్టణాల్లో తాగునీటి సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో వసతులపై చర్చించారు.కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని చంద్రబాబు చెప్పారు. ఐగాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. రియల్‌టైమ్‌లో పనిచేసేలా ఉద్యోగులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు.

రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.35.. ఒక్కో కార్డుదారుడికి 2 కిలోల పంపిణీ

మంత్రి ప్రారంభించారు. ఒక్కో రేషన్ కార్డుదారుడికి రెండు కిలోల చొప్పున ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల ఉద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిణామాలతో ధరలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రజలపై భారం పడకుండా సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధరల స్థిరీకరణకు నిధిని ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని తెలిపారు. బియ్యం, ఉల్లి, పప్పులు సబ్సిడీపై అందించేలా ఏర్పాట్లు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఉల్లి ధరల పెరుగుదల నేపథ్యంలో కిలో రూ.35 చొప్పున రైతుబజార్లలో బుధవారం నుంచి విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆధార్‌కార్డు లేదా రేషన్‌కార్డు ఆధారంగా ఒక్కో కుటుంబానికి, నెలకు రెండు కిలోల చొప్పున సరఫరా చేయనున్నారు. తొలి విడతగా విజయవాడలోని అన్ని రైతుబజార్లలో రాయితీ ధరకు ఉల్లిపాయల్ని విక్రయించనున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, పౌరసఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం తెలిపారు. 'రాష్ట్రంలో ఉల్లి ధరల పెరుగుదలతో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరల స్థిరీకరణ చర్యలు చేపట్టింది. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్కెట్‌ను సమీక్షిస్తోంది. ఉల్లిధరల విషయంలోనూ ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో రాయితీ ధరకు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల డిమాండ్‌ను బట్టి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతుబజార్లలో రాయితీ ఉల్లిని అందుబాటులోకి తెస్తాం' అని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళగిరి ప్రజలు 92వేల మెజారిటీ ఇచ్చారని అన్నారు. బాధ్యత పెరిగిందని అహర్నిశలు తన ఆలోచన మంగళగిరి ప్రజల గురించేనని చెప్పారు. 2019 ఎన్నికల ప్రచారంలో ఇంటిపట్టాల సమస్య ఉందని తనకు నాయకులు చెప్పారని సమస్య తనకు అర్థమైందని అన్నారు. గడపగడప తిరిగినప్పుడు ప్రజలకు హామీ ఇచ్చానని చెప్పారు. సొంత ఇల్లు అనేది ఎమోషన్ అని కష్టపడి ఇల్లు కట్టుకుంటే ఎవరో వచ్చి ఇది మీ ఇల్లు కాదని బయపెడతారని అన్నారు. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే తాను వచ్చానన్నారు.మూడో విడత కింద సుమారు 400 పట్టాలు శాశ్వత హక్కు ఎన్డీఏ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ఆంధ్రరాష్ట్ర ప్రజలు చాలా అదృష్టవంతులని, మంగళగిరిలో పట్టాల సమస్య ఉందని సీఎం దృష్టికి తీసుకువెళ్లానని, రెవెన్యూ మంత్రితో మాట్లాడానని చెప్పారు. కేబినెట్ మీటింగ్ లో సీఎం ఒక్కటే మాట చెప్పారని, ఇది కేవలం మంగళగిరిలో ఉన్న సమస్య కాదని రాష్ట్రమంతటా శాశ్వత భూహక్కు కల్పించాని చెప్పారన్నారు. మంగళగిరిలో వేసిన పునాది రాష్ట్రవ్యాప్తంగా వెళుతోందన్నారు. ఇటీవలే విశాఖలో పట్టాలిచ్చారని, త్వరలో విజయవాడలో ప్రజా ప్రభుత్వం పట్టాలు ఇవ్వబోతుందని చెప్పారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు.

అవసరమైన న్యాయ సహాయం పార్టీ నుంచి అందిస్తాం

వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు రైతులు. 1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేశారు సదురు రైతులు.లంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని వైఎస్ జగన్‌ను కోరారు రైతులు.రైతుల సమస్యలను, వారి ఆవేదనను విన్న వైఎస్ జగన్.. వారికి అవసరమైన న్యాయం సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. బాధిత రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌ను కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన రైతులు కలిశారుతమ గ్రామ పరిధిలోని సుమారు 600 ఎకరాల లంక భూములకు సంబంధించి తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని రైతులు శ్రీ వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు.1952 నుంచి ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులమైన తమను పక్కనపెట్టి, స్థానిక టీడీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై టీడీపీ నాయకులు, వారి బినామీల పేర్లతో అనధికారికంగా పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారని రైతులు తమ ఆవేదన చెప్పారు.ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ హక్కులను కాదని, రాజకీయ ప్రాబల్యంతో భూములను ఇతరుల పేర్లకు మార్చి వారి పేరుతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారని, ఈ తతంగం అంతా పమిడిముక్కల తహశీల్దార్ కె.నవీన్ కుమార్ నడిపించారన్న రైతులులంక భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తమకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ అండగా నిలవాలని రైతులు శ్రీ వైయస్ జగన్‌ను కోరారు.రైతుల సమస్యలను, వారి ఆవేదనను సావధానంగా విన్న శ్రీ వైయస్ జగన్, ఈ వ్యవహారంలో వారికి అవసరమైన న్యాయ సహాయం పార్టీ తరఫున అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని తెలిపారు.పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ ఆధ్వర్యంలో శ్రీ వైయస్ జగన్‌ను కలిసిన వారిలో రైతులు యలమంచిలి గణేష్, ముళ్ళపూడి సోమయ్య, కనుమూరి వెంకటేశ్వరరావు, చొప్పరపు నాగేశ్వరరావు, కొడాలి రాంబాబు తదితరులు ఉన్నారు.ఉద్యోగులు రోడ్డెక్కితే.. అప్పుడు అందులో రెండు డీఏలు ఇస్తానని ప్రకటించి, అరియర్స్ చెల్లింపునకు కూడా వాయిదాలు పెట్టారు. ధర్నా జరగనీయకుండా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను అడ్డగోలుగా సస్పెండ్ చేయడం దారుణం కాదా? చంద్రబాబూ.. ఇది ప్రజాస్వామ్యమేనా? రోజురోజుకూ మీ నిరంకుశత్వం పెరిగిపోతోంది? ఉద్యోగులకు వెన్నుపోటు పొడవడమే మీ లక్ష్యం. . ఇవాళ ఏ ఉద్యోగి అయినా రోడ్డెక్కుతున్నారంటే కారణం మేనిఫెస్టోలో మీరు హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఉద్యోగులందరికీ వెన్నుపోటు పొడవటమే అన్నారు. మీరు అధికారంలోకి వస్తానే ఐఆర్ అన్నారు.

స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాటం 'సాగరహారం'

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పిన పోరాట రూపం సాగరహారమని అన్నారు. ఆంక్షలను, నిర్బంధాలను, ముళ్లకంచెలను, లాఠీఛార్జీలను, రబ్బర్ బుల్లెట్లను లెక్క చేయకుండా.. ఉమ్మడి పాలకుల కుట్రలను తిప్పికొట్టారని తెలిపారు. ఉద్యమకారులు, తెలంగాణవాదులు ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన చారిత్రక ఘట్టం సెప్టెంబర్ 30, 2012 నాటి సాగరహారమని వెల్లడించారు. సబ్బండ వర్గాలు హుస్సేన్‌సాగర్ తీరాన చేసిన చరిత్రాత్మక సాగరహారానికి 14 ఏళ్లు నిండిన సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 2012, సెప్టెంబర్ 30న నిర్వహించిన సాగరహారంతో భాగ్యనగరం రణరంగంగా మారింది. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో మిలియన్ మార్చ్ తర్వాత అంత గొప్పగా జరిగిన నిరసన కార్యక్రమం సాగరహారం. పోలీసుల లాఠీఛార్జ్, బాష్పవాయు ప్రయోగాలను లెక్కచేయకుండా, బారికేడ్లను తొలగించి లక్షలాది మంది తెలంగాణవాదులు సాగరహారానికి తరలివచ్చారు. ఎలాంటి హింసామార్గాన్ని చేపట్టకుండా తెలంగాణవాదులు సాగరహారాన్ని విజయవంతం చేశారు. ఆ తరువాత 2013 జూలై 30న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిందిసింగరేణి సంస్థను బలో పేతం చేయాల్సిన ప్రభుత్వం, దానిని ఆర్థికంగా నిర్వీర్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశా రు. 2023--24లో సింగరేణి రూ.4,701 కోట్ల నికర లాభం ఆర్జించగా, 33 శాతం వాటా ప్రకారం రూ.1,551 కోట్లు రావాల్సి ఉన్నా రూ.796 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. 2024--25లో రూ.6,394 కోట్ల లాభాలు వచ్చినా, రూ.819 కోట్లు మాత్రమే బోనస్‌గా చెల్లించారని తెలిపారు. 2023 నుంచి 2025 వరకు కార్మికుల బోనస్‌కు సంబంధించిన బకాయిలు రూ.2,342 కోట్లుగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొ న్నారు. వాస్తవ నికర లాభాల ఆధారంగా ఈ ఏడాది సింగరేణి కార్మికులకు 36 శాతానికి పైగా లాభాల వా టా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెర్క్స్‌పై ఆదాయపు పన్ను సమస్యను పరిష్కరించి కార్మికులకు బకాయిలు తిరిగి చెల్లించాలని కోరారు. 2,500 మందికిపైగా కార్మికులకు మూడు నెలల్లోగా మెడికల్ బోర్డు ద్వారా పరీక్షలు నిర్వ హించి అన్‌ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

జయహో స్మిత్ మచ్చార్!

సంపాదకీయం

దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ విమానంలో ఊహించని ప్రమాదం తప్పింది. గాల్లో ఉండగానే కో–పైలట్ కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైన భారత సంతతి కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. రక్తమోడుతున్నప్పటికీ కాక్‌పిట్ తలుపు తెరిచి, పెను విమాన ప్రమాదాన్ని నివారించి 174 మందికి పైగా ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు. బోయింగ్ 737 మ్యాక్స్–8 విమానం గాల్లో ఉండగా, ఒమన్ జాతీయుడిగా భావిస్తున్న కో పైలట్ అకస్మాత్తుగా కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై కత్తితో దాడి చేశాడు. విమాన నియంత్రణ వ్యవస్థలను ధ్వంసం చేసి, విమానాన్ని కూల్చేందుకు అతను తీవ్రంగా ప్రయత్నించాడు. ఆ పెనుగులాటలో విమానం కేవలం 30 సెకన్లలోనే దాదాపు 14,000 అడుగుల కిందికి దూసుకువచ్చింది. తీవ్ర గాయాలపాలై కిందపడిపోతున్న సమయంలో కూడా కెప్టెన్ స్మిత్ చాకచక్యంగా కాక్‌పిట్ డోర్‌ను అన్‌లాక్ చేసి కేకలు వేశారు. విమానం తీవ్ర కుదుపులకు లోనవడం, అరుపులు వినిపించడంతో అప్రమత్తమైన ప్రయాణికులు, సిబ్బంది వెంటనే కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లారు. కాక్‌పిట్‌లోకి చొరబడిన ప్రయాణికులలో యానివ్ అనే ఇజ్రాయెల్ ప్లంబర్ ప్రధాన పాత్ర పోషించారు. టీవీలో ప్రసారమయ్యే ఎయిర్ డిజాస్టర్స్ కార్యక్రమాలు చూసి విమానాల నియంత్రణపై ప్రాథమిక అవగాహన పెంచుకున్నట్లు చెప్పిన యానివ్, ఇతర ప్రయాణికులతో కలిసి విధ్వంసానికి పాల్పడుతున్న కో–పైలట్‌ను కుర్చీ నుంచి వెనక్కి లాగి బంధించారు. అదే విమానంలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు పైలట్లు, భద్రతా సిబ్బంది వెంటనే కాక్‌పిట్ నియంత్రణను తమ చేతుల్లోకి తీసుకుని విమానాన్ని అదుపు చేశారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూక్ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. దాదాపు 8 గంటల నిరీక్షణ అనంతరం ప్రయాణికులను మరో ప్రత్యామ్నాయ విమానంలో టెల్ అవీవ్‌కు తరలించారు.

గుజరాత్‌కు చెందిన స్మిత్ మచ్చార్ కమర్షియల్ ఏవియేషన్ రంగంలో పదేళ్లకు పైగా విశేష అనుభవం కలిగిన పైలట్. జూన్ 2011 నుండి 2022 వరకు దాదాపు 11 ఏళ్లపాటు భారత విమానయాన సంస్థ స్పైస్‌జెట్‌లో పనిచేశారు. జూన్ 2022లో డైరెక్ట్ ఎంట్రీ కెప్టెన్‌గా ఫ్లైదుబాయ్‌లో చేరారు. బోయింగ్ 737 విమానాల నిర్వహణ, భద్రతా ప్రమాణాల్లో ఆయన నిపుణుడు. వెలింగ్‌కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో పట్టా పొందారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెప్టెన్ స్మిత్ ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని, ఆయన కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భారత దౌత్య కార్యాలయం వెల్లడించింది. మచ్చర్‌కు కమర్షియల్ విమానయానంలో 13 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఫ్లైదుబాయ్‌లో చేరకముందు ఆయన 11 ఏళ్లకు పైగా స్పైస్‌జెట్‌లో పనిచేశారు. జూన్ 2011 నుంచి జూన్ 2022 వరకు స్పైస్‌జెట్‌లో విధులు నిర్వహించిన ఆయన సీనియర్ కమాండర్‌గా, లైన్ ట్రైనింగ్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 2020 నుంచి జూన్ 2022 వరకు లైన్ ట్రైనింగ్ కెప్టెన్‌గా ఇతర పైలట్లకు శిక్షణ, మార్గదర్శకత్వం అందించారు. బోయింగ్ 737 విమానాలను 9,500 గంటలకు పైగా నడిపిన అనుభవం మచ్చర్‌కు ఉంది. జూన్ 2022 నుంచి ఫ్లైదుబాయ్‌లో కెప్టెన్‌గా పనిచేస్తూ దుబాయ్‌లో నివసిస్తున్నారు. అక్కడ కూడా పైలట్ల శిక్షణ, విమాన కార్యకలాపాల నిర్వహణలో ఆయన కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విమానయాన భద్రతా ప్రమాణాలు, నిబంధనల అమలు, క్లిష్ట పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకునే అనుభవం ఆయన కెరీర్‌లో భాగంగా ఉంది. ప్రస్తుతం సెప్టెంబర్ 30న జరిగిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. స్మిత్ మచ్చార్ ప్రదర్శించిన అద్భుత ధైర్యాన్ని ప్రపంచ నేతలు కొనియాడారు. ఓవల్ ఆఫీస్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. "స్మిత్ చాలా తీవ్రమైన గాయాలపాలైనా సమయస్ఫూర్తితో వ్యవహరించి రియల్ హీరోగా నిలిచారు. ఇదొక అద్భుతమైన సంఘటన" అని అన్నారు. తీవ్రంగా గాయపడినా వెనకడుగు వేయకుండా ప్రయాణికులను కాపాడిన భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ అసాధారణ ధైర్యానికి నా సెల్యూట్. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. స్మిత్‌ను అత్యంత నైపుణ్యం కలిగిన వీరుడిగా అభివర్ణిస్తూ, భారత్–ఇజ్రాయెల్–యూఏఈ తరఫున ఆయన క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్లు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి తెలిపారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. గురువారం ఉదయం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పంచుకున్న ప్రధాని.. కెప్టెన్ స్మిత్ మచార్‌ను హీరోగా అభివర్ణించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో తీవ్రంగా గాయపడినా, ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ఆయన చూపిన ధైర్యం, అచంచలమైన సంకల్పం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయన శౌర్యం వందలాది ప్రాణాలను కాపాడి, పెద్ద విషాదాన్ని నివారించిందని అన్నారు. కెప్టెన్ మచార్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మరోవైపు కాక్‌పిట్‌లో గొడవ జరుగుతున్న విషయం గుర్తించిన యానివ్.. వెంటనే అక్కడికి వెళ్లేందుకు ప్రయత్నించారు. మరో ప్రయాణికుడితో కలిసి కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించారు. చివరకు లోపలికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు సహకరించారు. ఈ ఘటనలో యానివ్ షర్టుపై రక్తపు మరకలు కనిపించాయి. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విమానం సురక్షితంగా ఇజ్రాయెల్‌కు చేరుకున్న తర్వాత యానివ్ హయూన్ ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును కలిశారు. ఈ సందర్భంగా నెతన్యాహు అతన్ని అభినందించారు. 'చాలా గొప్ప పని చేశావు. నువ్వు హీరో' అంటూ ప్రశంసించారు. ఆ తర్వాత విమానంలో జరిగిన పరిణామాలను యానివ్ ప్రధానితో పంచుకున్నారు. విమానంలో లైట్లు ఆగిపోవడం, క్యాబిన్ పరిస్థితుల్లో మార్పులు రావడం నుంచి కాక్‌పిట్‌లోకి వెళ్లే వరకు ఏం జరిగిందో వివరించారు. విమానం ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా లైట్లు ఆఫ్ అయ్యాయని ప్లంబర్ గా పనిచేస్తున్న హయూన్ తెలిపారు. అదే సమయంలో క్యాబిన్‌లోని గాలి పీడనంలో మార్పును గుర్తించడంతో విమానంలో ఏదో సమస్య తలెత్తిందని భావించి కాక్‌పిట్ వైపు వెళ్లాననీ చెప్పారు. తనతో పాటు మరో ప్రయాణికుడు కూడా అక్కడికి వచ్చాడని, అతను ఆ సమయంలో డ్యూటీ లేని ఓ పైలట్ అని తర్వాత తెలిసిందని హయూన్ చెప్పారు. కాక్‌పిట్ లోపల ఏదో ఘర్షణ జరుగుతున్నట్లు గుర్తించిన హయూన్, మరో ప్రయాణికుడు తలుపు తెరిచేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే కెప్టెన్ స్మిత్ మచ్చర్ గాయపడి స్పృహ కోల్పోయే పరిస్థితిలో ఉన్నారు. అయినప్పటికీ కెప్టెన్ మచ్చర్ కాక్‌పిట్ తలుపును అన్‌లాక్ చేశారు. తలుపు తెరుచుకున్న వెంటనే తామిద్దరూ లోపలికి వెళ్లినట్లు వివరించారు. లోపలికి వెళ్లినప్పుడు ఒక పైలట్ నేలపై పడి ఉండగా.. మరో వ్యక్తి విమానం కంట్రోల్స్ దగ్గర ఉన్నట్లు హయూన్ తెలిపారు. అతడే దాడికి పాల్పడిన వ్యక్తిగా భావించి వెంటనే అతడిని కంట్రోల్స్ నుంచి దూరంగా తీసుకెళ్లారు. విమానం ఎత్తు కూడా తగ్గుతున్నట్లు ఆ సమయంలో తనకు అనిపించిందని వివరించారు. విమానం అదుపు తప్పే పరిస్థితి కనిపించడంతో హయూన్ వెంటనే కంట్రోల్ స్టిక్స్‌ను పట్టుకున్నారు. 'కంట్రోల్ స్టిక్స్‌ను నా చేతులతో పట్టుకుని వెనక్కి లాగాను. ఆ తర్వాత విమానం మళ్లీ సాధారణ ఎత్తుకు చేరుకుంటున్నట్లు అనిపించింది' అన్నారు. విమానం ఎలా అదుపులోకి తీసుకురావాలో తనకు ప్రత్యేక శిక్షణ లేకపోయినా.. గతంలో చూసిన టీవీ కార్యక్రమంలో విమాన ప్రమాదాల సమయంలో పైలట్లు ఎలా స్పందిస్తారో చూసిన విషయాలు గుర్తొచ్చాయని హయూన్ తెలిపారు. కాక్‌పిట్‌లో జరిగిన ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విమానంలో అసలు ఏం జరిగింది? ఈ ఘటనకు కారణమేంటి? అనే విషయాలపై పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనా కెప్టెన్ స్మిత్ మచ్చర్ చేసిన సాహసాన్ని యావత్ ప్రపంచం కొనియాడుతుంది. నిజంగా కెప్టెన్ స్మిత్ మచ్చర్ కు హేట్సాఫ్ చెప్పాల్సిందే.

అక్టోబర్ 3.. తెలంగాణ ఏర్పాటును
కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన దినం



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కొన్ని ఘట్టాలలో అక్టోబర్ 3వ తేదీకి తగు ప్రాధాన్యత ఉంది. ఆ దినం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి మండలి ఆమోదం తెలిపిన దినం. ఈ ముఖ్య ఘట్టం పూర్వా పరాలను ఒక్కసారి మననం చేసుకునే ప్రయత్నం...

1947, ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, తెలంగాణ ప్రాంతం నిజాం పరిపాలనలోని హైదరాబాదు సంస్థానంలో భాగంగా ఉండేది. తరువాత పోలీసు చర్య ద్వారా 1948, సెప్టెంబరు 17 న ఇది భారత దేశంలో కలప బడింది. 1948 నుంచి హైదరాబాదు రాష్ట్రంగా కొనసాగింది.

1956లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరుగగా హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలు, ఆంధ్రరాష్ట్రం కలిసి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడింది. వరంగల్లు నుండి కొంత ప్రాంతాన్నీ, గోదావరి జిల్లాల నుండి భద్రాచలం, దండకారణ్యం ప్రాంతాలకు వేరు చేసి ఖమ్మం రాజధానిగా ఖమ్మం జిల్లాను ఏర్పరచారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన కొన్నాళ్ళకే మళ్ళీ వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృతరూపం దాల్చింది. అప్పుడు ప్రత్యేక తెలంగాణ నేపథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ 1971లో 11 లోకసభ స్థానలలో విజయం సాధించింది. 1979లో హైదరాబాదు జిల్లా గ్రామీణ ప్రాంతాన్ని వేరుచేసి రంగారెడ్డి జిల్లా ఏర్పాటుచేశారు. 2001, ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు.

2009 నవంబర్ 29న ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలిదశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, నివేదిక కూడా ఇచ్చాయి. డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. అయితే రోజులోనే పూర్తిగా మారి పోయింది.

తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజా ప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమ కారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" ద్వారా వివిధ రూపాలలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. 2010లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటిని నియమించగా ఆ కమిటి 6 ప్రతిపాదనలు చేసింది.

తెలంగాణ అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేశారు. 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది.

2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభ ఆమోదం లభించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2014 జూన్ 2 న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది. కేసిఆర్ నేతృత్వంలోని తెరాస తొలి మలి ప్రభుత్వాలు ఏర్పాటు చేసి పరిపాలన కొనసాగిస్తున్నది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

అభ్యర్థి అఫిడవిట్‌లో లెక్క.. ఐదేళ్లకు అద్దం!

ఎన్నికలు వచ్చాయంటే చాలు.. నాయకుడు చంకలో పార్టీ గుర్తు పెట్టుకొని, కుటుంబాన్ని వెంట బెట్టుకొని ఇంటింటి గడప తొక్కుతాడు. కడుపు మీద తలకాయ పెట్టుకొని, "అన్నా.. నీ బిడ్డను అనుకో.. ఓటెయ్యన్నా" అంటూ కాళ్ళ మీద పడి ప్రాధేయపడతాడు. ఉచితాల జాబితా చదువుతాడు. ఇది చేస్తా.. అది చేస్తా అంటూ హామీలు గుప్పిస్తాడు. రాత్రికి మనోళ్లు వచ్చి చుక్క, ముక్క,నగదు ఇచ్చిపోతారే దండం పెట్టి పోతాడు. గెలిచాక ఏమవుతుంది? ఐదేళ్లు తిరిగేసరికి అదే నాయకుడి ఆస్తి రెట్టింపు.. నాలుగింతలు.. ఒక్కోసారి భారీగా పెరిగిందనే చర్చలు వినిపిస్తుంటాయి. సేవ చేస్తున్నానన్న వ్యక్తికి అంత ఆస్తి ఎలా వచ్చింది? ఆదాయానికి మించి ఆస్తులు పెరిగాయా? పెరిగితే ఎలా పెరిగాయి? ఈ ప్రశ్న మాత్రం మనం అడగడం లేదు.

ఇదే విషయంపై తెలంగాణలోని ఓ లేబర్ అడ్డ వద్ద గుంపుగా ఉన్న కార్మికుల్లో ఇద్దరు మిత్రుల మధ్య జరిగే సరదా సంభాషణను ఊహించండి.

"అరే కిట్టయ్య".. రేవంత్‌రెడ్డి ఏమన్నాడో తెలుసా? కేసీఆర్‌కు లక్షల కోట్ల ఆస్తులున్నాయట. తెలంగాణ వచ్చిన తర్వాతే సంపాదించుకున్నారట!"

"నిజమా రా?"

"ఏమోరా.. కాదు రా! కేటీఆర్ కూడా రేవంత్‌రెడ్డి అన్నదమ్ముల ఆస్తులు బాగున్నాయంటున్నాడట. రియల్ ఎస్టేట్ మాఫియాలతో బాగా సంపాదించారట!"

"అయ్యో.. అట్లా ఉంటదా రా?"

"అట్లే రామూ! కేసీఆర్‌కు ఫామ్‌హౌస్, కేటీఆర్‌కు ఫామ్‌హౌస్, కవితకు ఫామ్‌హౌస్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్, సంతోష్‌రావుకు ఫామ్‌హౌస్.. అందరికీ ఉన్నాయంటున్నారు. పత్రికల్లో వస్తున్నాయి, మనం చూస్తున్నాం కదా!"

"ఎన్ని వేల కోట్లు? ఎట్లా లక్షల కోట్లు వచ్చాయిరా?"

"ఏమోరా బాయ్.. మనకేం తెలుసు! కేటీఆర్ అంటున్నాడట.. 'అరే రేవంత్.. బచ్చా! మా ఆస్తులు నువ్వు తీసుకో, నీ ఆస్తులు మాకు ఇవ్వు' అని!"

"అది ఎట్లా సాధ్యమవుతుందిరా? ఎవరి ఆస్తులు వాళ్లు ఎట్లా తీసుకుంటారు?" బహిరంగంగానే ఒకరిపై ఒకరు ఆస్తుల చిట్టా విప్పుతున్నారు. కోర్టులు,సిబిఐ ఏం చేస్తున్నట్టు రా! అది అంత పెద్ద వాళ్ళ లెక్క రా.. ఓట్లు వచ్చినప్పుడు మనకు సుక్కముక్క పారేస్తారు.ఎవరికో ఒకరికి వేయాల్సిందే కదా మన బతుకులు ఇంతేరా రాము ఇలాంటి మాటలు, చర్చలు, అనుమానాలు ప్రతి రోజు ప్రతి వాడలో, ప్రతి ఇంటిలో వినిపిస్తున్నాయి. ప్రజలు రాజకీయ "డ్రామా'లను చూస్తున్నారు, మాట్లాడుకుంటున్నారు. కానీ ఆరోపణలు నిజమా కాదా తేల్చే నిష్పాక్షిక వ్యవస్థ మాత్రం కనిపించాలి. రాజకీయ వేదికలపై మాటల యుద్ధం కాకుండా, అఫిడవిట్లు, ఆదాయ వనరులు, ఆస్తుల పెరుగుదల, లావాదేవీలపై చట్టబద్ధమైన విచారణ జరగాలి. ఎవరి మీద ఆరోపణలు వచ్చినా ఒకే ప్రమాణంతో పరిశీలించాలి. నిజమైతే చర్యలు తీసుకోవాలి.. నిరాధారమైతే ప్రజల ముందే స్పష్టత ఇవ్వాలి.

మనం ఏం చేస్తున్నాం? పిల్లకు పెళ్లి సంబంధం వస్తే ఏడు తరాలు వెతుకుతాం. బజార్లో కిలో టమాటాలు కొనాలన్నా తిప్పి తిప్పి చూస్తాం. కానీ ఐదేళ్లపాటు మన తరఫున పాలించబోయే ఎమ్మెల్యే, ఎంపీని ఎన్నుకునేటప్పుడు మాత్రం పార్టీ గుర్తు చూసి ఓటేస్తున్నాం. అభ్యర్థి స్వయంగా దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఆస్తులు ఎంతున్నాయో, అప్పులు ఎంతున్నాయో, పెండింగ్‌లో ఉన్న కేసులు ఎన్ని ఉన్నాయో ఎంతమంది చూస్తున్నారు? ఎన్నికల అఫిడవిట్ ఎందుకు ఉంది? అభ్యర్థి గురించి ఓటరుకు ముఖ్యమైన సమాచారం అందుబాటులో ఉండేందుకే కదా! మరి ఆ సమాచారం ప్రజలకు సులభంగా అందేలా ఎందుకు చేయకూడదు?

అందుకే ఇప్పుడు పద్ధతి మారాలి. ఎన్నికల సంఘంi వెబ్‌సైట్‌లో అఫిడవిట్ ఉంచితే సరిపోదు. జగిత్యాల మారుమూల పల్లెలోని రైతుకు యాప్ గురించి ఎంత తెలుసు? ముసలమ్మకు ఇంటర్నెట్ గురించి ఎంత తెలుసు? నాయకుడు ఓటు అడగడానికి పంచే కరపత్రం వెనుకే అఫిడవిట్‌లోని ముఖ్యమైన లెక్కలు స్పష్టంగా, పెద్ద అక్షరాలతో ఉండాలి. నా మొత్తం ఆస్తి ఎంత? నా అప్పు ఎంత? నా భూములు ఎన్ని ఎకరాలు? నా మీద ఉన్న పెండింగ్ కేసులు ఎన్ని? అవి ఏ కోర్టులో ఉన్నాయి? వాటి ప్రస్తుత స్థితి ఏమిటి? అన్నది ఒక్కచోట కనిపించాలి. మళ్లీ పోటీ చేసే అభ్యర్థి విషయంలో గత ఎన్నికల లెక్కలను, ప్రస్తుత లెక్కలను పక్కపక్కనే చూపించాలి.

"గత ఎన్నికల లెక్క – ఇప్పటి ఎన్నికల లెక్క" అంటూ ఎన్నికల సంఘమే ఒక సరళమైన పట్టికను అందించాలి. ఒక వైపు గత అఫిడవిట్.. మరోవైపు ప్రస్తుత అఫిడవిట్.. మధ్యలో ఐదేళ్లలో వచ్చిన మార్పు. ఉదాహరణకు ఆస్తి రూ.10 కోట్ల నుంచి రూ.50 కోట్లకు పెరిగితే.. "ఈ పెరుగుదలకు కారణం ఏమిటి?" అని ఓటరు అడిగే అవకాశం ఉండాలి. సమాధానం చెప్పడం అభ్యర్థి బాధ్యత. నిర్ణయం తీసుకోవడం ఓటరు హక్కు. ఆస్తి పెరిగిందంటే అవినీతి అని ముద్ర వేయడం కాదు. వ్యాపారం చేసి ఉండొచ్చు.. వారసత్వంగా వచ్చి ఉండొచ్చు.. భూమి విలువ పెరిగి ఉండొచ్చు.. పెట్టుబడుల విలువ మారి ఉండొచ్చు. కారణం చట్టబద్ధమైనదైతే పత్రాలతో వివరించవచ్చు. అందుకే ముందుగా లెక్కలు.. ఆ తర్వాతే ఆరోపణలు.

ఈ విధానం ఎవరికోసం ప్రత్యేకంగా కాదు.. అందరికీ ఒకటే కావాలి. కాంగ్రెస్ అయినా.. బీఆర్ఎస్ అయినా.. బీజేపీ అయినా.. అధికార పార్టీ అయినా, ప్రతిపక్షం అయినా.. ఒకే ప్రమాణం ఉండాలి. పార్టీ కండువాను బట్టి పారదర్శకత మారకూడదు. కరపత్రం ముందు వైపు "నేను ఏం చేస్తా" అనే హామీ ఉంటే.. వెనుక వైపు "నా దగ్గర ఏముంది" అనే అఫిడవిట్ లెక్క ఉండాలి. గెలిస్తే ఏం చేస్తానంటున్నాడు? గతంలో ఏం చెప్పాడు? ప్రస్తుతం తన ఆస్తులు, అప్పులు ఎలా ఉన్నాయి? ఈ రెండింటినీ చూసే అవకాశం ఓటరుకు ఉండాలి. అప్పుడు ప్రచారం మాటలకే పరిమితం కాకుండా, రికార్డులతో కూడిన చర్చగా మారుతుంది. ఇదే సమయంలో రాష్ట్రంలో రగులుతున్న అక్రమాస్తుల ఆరోపణలపై కూడా ప్రజల్లో తీవ్ర ఆందోళన ఉంది. కేసీఆర్ కుటుంబంపై రేవంత్‌రెడ్డి కుటుంబం, రేవంత్‌రెడ్డి కుటుంబంపై కేటీఆర్, హరీశ్‌రావు చేస్తున్న పరస్పర ఆరోపణలు రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, ప్రజాప్రయోజనాల దృష్టితో నిష్పాక్షిక విచారణకు లోబడి ఉండాలి. వీరందరి ఆస్తులపై వచ్చిన ఆరోపణలు, వాటి పెరుగుదల, ఆదాయ వనరులు, లావాదేవీలను ప్రజాప్రయోజన వ్యాజ్యం కింద హైకోర్టు స్వయంగా పరిశీలించి, అవసరమైతే విచారణకు ఆదేశించాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు. ఆరోపణలు నిజమా కాదా తేల్చేది రాజకీయ వేదికలు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణే. ఎవరు తప్పు చేసినా, ఎవరు నిర్దోషులైనా, చట్టం ముందు సమానంగా నిలబెట్టి నిజానిజాలను బయటపెట్టాలి. ప్రజల సొమ్ము, ప్రజల విశ్వాసానికి సంబంధించిన ఈ అంశంలో పారదర్శకతపై ఎలాంటి రాజీ ఉండకూడదు.

దీన్ని ఎన్నికల సంఘం ఒక కొత్త ఎన్నికల సంస్కరణగా ప్రతిపాదించాలి. ప్రతి అభ్యర్థికి ఒకే నమూనా, ఒకే క్రమం, సాధారణ ప్రజలకు అర్థమయ్యే భాష ఉండాలి. కేసు ఉందంటే కేసు సంఖ్య, ఏ పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది, ఏ కోర్టులో ఉంది, ప్రస్తుత దశ ఏమిటి వంటి వివరాలను నిష్పాక్షికంగా చూపాలి. ఆరోపణను దోషిగా చిత్రీకరించకూడదు. అదే సమయంలో తప్పుడు సమాచారం ఇచ్చినా, తప్పని సరి వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచినా చట్టంలో స్పష్టమైన చర్యలు ఉండాలి. ఫిర్యాదు ఇస్తే ఏళ్ల తరబడి ఫైలు తిరగకుండా, విచారణకు నిర్ణీత గడువు ఉండేలా చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

ఎందుకంటే ఎన్నికల అఫిడవిట్ ఫైల్లో దుమ్ము పట్టే కాగితం కాదు.. ప్రజల చేతిలో ఉండాల్సిన అద్దం. ఒక అభ్యర్థి ఐదేళ్లలో ఎంత సంపాదించాడు, ఎంత అప్పు చేశాడు, ఏ ఆస్తులు పెరిగాయి, ఏవి తగ్గాయి అన్నది ప్రజలకు అర్థమయ్యేలా కనిపిస్తేనే అఫిడవిట్ నిజమైన ప్రయోజనం నెరవేరుతుంది. ప్రజలు కూడా ప్రశ్నలను మార్చుకోవాలి. "ఏ పార్టీ?"తో పాటు "ఏం ప్రకటించారు?" అని అడగాలి. "ఏం చేస్తారు?"తో పాటు "ఇప్పటివరకు ఏం చెప్పారు?" అని చూడాలి. "ఎంత హామీ?"తో పాటు "ఎంత లెక్క?" అని పరిశీలించాలి.

అందుకే ఎన్నికల వేళ గుర్తు మాత్రమే కాదు.. లెక్క కూడా చూడాలి. మేనిఫెస్టో మాత్రమే కాదు.. అఫిడవిట్ కూడా చదవాలి. అభ్యర్థి ఓటు అడిగితే.. ఓటరుకు ప్రశ్నించే హక్కు ఉండాలి. ఐదేళ్ల క్రితం చెప్పిన లెక్క.. ఇప్పుడు చెప్పిన లెక్క.. రెండూ ప్రజల చేతిలో ఉండాలి. అప్పుడు ఎన్నికల ప్రచారం కేవలం హామీల పండుగగా కాకుండా, బాధ్యతను గుర్తుచేసే ప్రక్రియగా మారుతుంది. రేపు మీ ఇంటి గడపకు ఓటు అడగడానికి వచ్చే నాయకుడిని ఒక్కటే అడగండి..

"అయ్యా.. ఓటు ఇస్తా.. ముందు నీ ఐదేళ్ల లెక్క చూపించు!"

శ్రీశైలం దూడం,
ఫ్రీలాన్స్ జర్నలిస్టు - 9133947176

ప్రపంచ ఇంధన సంక్షోభం మరింత క్లిష్టం!
యుద్ధ జ్వాలల్లో ఇంధన భద్రత..ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలు!

ప్రపంచం మరోసారి ఇంధన సంక్షోభం కోరల్లో చిక్కుకుంటోంది. ఒకవైపు యుద్ధ మేఘాలు.. మరోవైపు చమురు, సహజవాయువు సరఫరాలో అంతరాయాలు.. ఇంకోవైపు అంతర్జాతీయ మార్కెట్లలో ధరల అనిశ్చితి.. వెరసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఇంధనం అనేది కేవలం వాణిజ్య వస్తువు కాదు.. పారిశ్రామిక ఉత్పత్తికి ప్రాణవాయువు, రవాణాకు చోదకశక్తి, వ్యవసాయానికి ఆధారం, విద్యుత్ ఉత్పత్తికి కీలక వనరు. అలాంటి ఇంధన సరఫరాలో ఏర్పడే చిన్నపాటి అంతరాయం సైతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ప్రకంపనలు సృష్టిస్తుంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిణామాలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను మరింత సంక్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టాయి. ఇది కేవలం ధరల పెరుగుదల సమస్య కాదు.. దేశాల ఇంధన భద్రత, ఆర్థిక స్థిరత్వం, వాణిజ్య సమతుల్యతకు సంబంధించిన కీలక సవాలు.

ఫిబ్రవరి 28, 2026న అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభమైన తరువాత ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థలో తీవ్ర ఒడిదుడుకులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ చమురు, ద్రవీకృత సహజవాయువు రవాణాకు అడ్డంకిగా మారాయి. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచ మార్కెట్లకు ఇంధనాన్ని తరలించే ఈ కీలక సముద్ర మార్గం గుండా యుద్ధానికి ముందు ప్రపంచ చమురు, ద్రవీకృత సహజవాయువు సరఫరాలో దాదాపు ఐదో వంతు రవాణా అయ్యేది. ఈ మార్గంలో అంతరాయం ఏర్పడితే ఆసియా నుంచి యూరప్ వరకు అనేక దేశాల ఇంధన భద్రతపై ప్రభావం పడుతుంది. నౌకల రవాణా ఆలస్యం, బీమా వ్యయాల పెరుగుదల, ప్రత్యామ్నాయ మార్గాల వినియోగం వల్ల ఇంధనం దిగుమతి చేసుకునే ఖర్చు మరింత పెరుగుతోంది.

అంతర్జాతీయ ఇంధన సంస్థ సెప్టెంబర్ 18న విడుదల చేసిన విశ్లేషణ ఈ సంక్షోభ తీవ్రతను వెల్లడించింది. గత ఆరు నెలల్లో ప్రపంచ చమురు నిల్వలు రోజుకు సగటున 28 లక్షల బ్యారెళ్ల చొప్పున తగ్గాయని, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి గమనించిన నిల్వలు 50.7 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గాయని పేర్కొంది. సభ్యదేశాలు అత్యవసర నిల్వల నుంచి 30 కోట్ల బ్యారెళ్లకు పైగా విడుదల చేసినప్పటికీ సరఫరాపై ఒత్తిడి కొనసాగుతోంది. నిల్వలు తగ్గిపోతే వాటిని తిరిగి పూరించడానికి సమయం, భారీ పెట్టుబడులు అవసరం. అందువల్ల యుద్ధ ఉద్రిక్తతలు తగ్గినా ఇంధన మార్కెట్లు వెంటనే సాధారణ స్థితికి చేరడం కష్టమే.

చమురుతో పాటు సహజవాయువు సరఫరా కూడా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. విద్యుత్ ఉత్పత్తి, ఎరువుల తయారీ, పారిశ్రామిక అవసరాలకు సహజవాయువు అత్యంత కీలకం. ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల నుంచి ద్రవీకృత సహజవాయువు సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో ప్రపంచ మార్కెట్లలో ధరల ఒడిదుడుకులు పెరిగాయి. అంతర్జాతీయ ఇంధన సంస్థ రెండో త్రైమాసిక గ్యాస్ మార్కెట్ నివేదిక ప్రకారం హార్ముజ్ మార్గంలోని అంతరాయాల కారణంగా ప్రపంచ ద్రవీకృత సహజవాయువు సరఫరాలో దాదాపు 20 శాతం తాత్కాలికంగా అందుబాటులో లేకుండా పోయింది. మార్చిలో ప్రపంచ ద్రవీకృత సహజవాయువు ఉత్పత్తి గత ఏడాదితో పోలిస్తే 8 శాతం తగ్గింది. సెప్టెంబర్‌లో ఈ మార్గం గుండా రవాణాలో కొంత మెరుగుదల కనిపించినప్పటికీ, యుద్ధానికి ముందు ఉన్న సాధారణ స్థాయికి సరఫరా ఇంకా చేరలేదు.

ఈ పరిణామాలు భారత్‌కు ప్రత్యేక సవాలుగా మారాయి. దేశీయంగా చమురు ఉత్పత్తి ఉన్నప్పటికీ, అవసరాల్లో గణనీయమైన భాగాన్ని దిగుమతుల ద్వారానే సమకూర్చుకోవాల్సి వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరిగితే దిగుమతుల బిల్లు భారమవుతుంది. ఫలితంగా వాణిజ్య లోటు పెరిగి, రూపాయి విలువపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడితే అదే పరిమాణంలో చమురు కొనుగోలు చేయడానికి మరింత విదేశీ మారకద్రవ్యం వెచ్చించాల్సి వస్తుంది. ఇలా అంతర్జాతీయ ధరలు, మారకపు విలువ రెండూ పరస్పరం ప్రభావితం చేసే ప్రమాదం ఉంది.

అక్టోబర్ 1న వెలువడిన కేప్లర్ ఆధారిత గణాంకాల ప్రకారం సెప్టెంబర్‌లో భారత్ ముడిచమురు దిగుమతులు రోజుకు 53.2 లక్షల బ్యారెళ్లుగా నమోదయ్యాయి. పశ్చిమాసియా దేశాల నుంచి దిగుమతులు ఆగస్టుతో పోలిస్తే 74 శాతం పెరిగి రోజుకు 21 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. మొత్తం దిగుమతుల్లో పశ్చిమాసియా వాటా 39.5 శాతంగా ఉంది. రష్యా నుంచి దిగుమతుల వాటా 35.3 శాతంగా నమోదైంది. ఈ గణాంకాలు భారత్ పలు దేశాల నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, పశ్చిమాసియా పరిణామాలు దేశ ఇంధన భద్రతకు ఎంత కీలకమో స్పష్టం చేస్తున్నాయి.

ఇంధన ధరల పెరుగుదల ప్రభావం సామాన్యుడి జీవితంలో అనేక రూపాల్లో కనిపిస్తుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరుగుతాయి. దాంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. వ్యవసాయ యంత్రాలు, నీటిపారుదల పంపులు, సరుకు రవాణా వాహనాల నిర్వహణ వ్యయం పెరుగుతుంది. సహజవాయువు ధరలు పెరిగితే ఎరువుల తయారీ ఖర్చు అధికమై రైతులపై భారం పడుతుంది. ఎల్పీజీ సరఫరా, ధరల్లో మార్పులు గృహ వినియోగదారులతో పాటు హోటళ్లు, చిన్న పరిశ్రమలను ప్రభావితం చేస్తాయి. ఈ విధంగా ఇంధన సంక్షోభం ద్రవ్యోల్బణాన్ని పెంచి కుటుంబాల నెలవారీ బడ్జెట్‌ను దెబ్బతీసే ప్రమాదం ఉంది.

ఈ పరిస్థితుల్లో భారత్ ఇంధన దిగుమతులను వైవిధ్యీకరించుకోవడం అత్యవసరం. ఒకే ప్రాంతం లేదా కొద్ది దేశాలపై అధికంగా ఆధారపడకుండా రష్యా, అమెరికా, ఆఫ్రికా, పశ్చిమాసియా తదితర ప్రాంతాల నుంచి సమతుల్యంగా సరఫరా పొందాలి. అదే సమయంలో వ్యూహాత్మక చమురు నిల్వలను పెంచడం, ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను సిద్ధం చేసుకోవడం, దేశీయ చమురు, సహజవాయువు అన్వేషణకు ప్రోత్సాహం ఇవ్వడం అవసరం. అత్యవసర నిల్వలు తాత్కాలిక ఉపశమనమే కల్పిస్తాయి. వాటిని తిరిగి నింపే ప్రణాళిక కూడా ఉండాలి.

దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. సౌరశక్తి, పవనశక్తి, జలవిద్యుత్, బయోఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వంటి వనరులు దిగుమతి ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించగలవు. విద్యుత్ వాహనాల వినియోగం, ప్రజా రవాణా బలోపేతం, పరిశ్రమల్లో ఇంధన సామర్థ్యం పెంపు, గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వ్యవస్థల విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. అయితే పునరుత్పాదక ఇంధనాల అభివృద్ధికి నిల్వ బ్యాటరీలు, ఆధునిక విద్యుత్ పంపిణీ వ్యవస్థలు, భారీ పెట్టుబడులు అవసరం. అందువల్ల సంప్రదాయ ఇంధనాల నుంచి ప్రత్యామ్నాయ వనరులకు మార్పు దశలవారీగా, సమగ్ర ప్రణాళికతో జరగాలి.

ప్రపంచ ఇంధన సంక్షోభం వాతావరణ మార్పుల సమస్యతోనూ ముడిపడి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ప్రపంచం ప్రయత్నిస్తున్న సమయంలో యుద్ధాలు, సరఫరా అంతరాయాలు కొన్ని దేశాలను మళ్లీ సంప్రదాయ ఇంధనాల వినియోగం వైపు నెట్టే ప్రమాదం ఉంది. మరోవైపు తీవ్రమైన వాతావరణ పరిస్థితులు విద్యుత్ డిమాండ్, జలవిద్యుత్ ఉత్పత్తి, ఇంధన రవాణాపై ప్రభావం చూపుతున్నాయి. కాబట్టి ఇంధన భద్రత, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి లక్ష్యాలను సమన్వయం చేయాల్సిన అవసరం ఉంది.

యుద్ధాలు, రాజకీయ ఉద్రిక్తతలు, సముద్ర మార్గాలపై ఆధిపత్య పోరాటాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని దూరం చేస్తున్నాయి. ఇంధనాన్ని రాజకీయ ఆయుధంగా ఉపయోగించే పరిస్థితులు దేశాల మధ్య పరస్పర ఆధారిత సంబంధాలను దెబ్బతీస్తాయి. అందువల్ల సముద్ర రవాణా మార్గాల భద్రత, అంతర్జాతీయ చట్టాల గౌరవం, దౌత్యపరమైన చర్చలు, దీర్ఘకాలిక శాంతి ప్రయత్నాలు అత్యంత కీలకం. యుద్ధం వల్ల దెబ్బతిన్న ఇంధన మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడానికి సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నందున తాత్కాలిక కాల్పుల విరమణతోనే సంక్షోభం తొలగిపోతుందని భావించలేం.

ప్రపంచ ఇంధన సంక్షోభం మనకు చెబుతున్న సందేశం ఒక్కటే—ఇంధన భద్రత లేని ఆర్థిక అభివృద్ధి స్థిరంగా ఉండదు. ధరలు తగ్గినప్పుడు ఊపిరి పీల్చుకుని, పెరిగినప్పుడు ఆందోళన చెందే పరిస్థితి నుంచి దేశాలు బయటపడాలి. ఇంధన పొదుపు, ప్రత్యామ్నాయ వనరుల అభివృద్ధి, దిగుమతుల వైవిధ్యీకరణ, వ్యూహాత్మక నిల్వలు, అంతర్జాతీయ సహకారం అనే ఐదు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఒక ప్రాంతంలో రగిలే యుద్ధ జ్వాలలు మరో ఖండంలోని సామాన్యుడి వంటింటి ఖర్చును పెంచే పరిస్థితి మారాలంటే ప్రపంచ దేశాలు సమష్టిగా కృషి చేయాలి. ఇంధన ఆధిపత్య పోరాటం కాకుండా ఇంధన భద్రతకు సహకారం అవసరం. సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని స్వచ్ఛమైన, సురక్షితమైన, అందుబాటులో ఉండే ఇంధన భవిష్యత్తును నిర్మించుకోవడమే నేటి ప్రపంచం ముందున్న అసలైన కర్తవ్యం.

కాలగిరి శ్రీనివాసరెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్, సెల్: 9010128884)

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన
- ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు.. ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి

నారాయణపేట, ప్రతినిధి అక్టోబర్ 2 జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐజేయూ పిలుపు మేరకు అక్టోబర్ 2ను 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తూ గాంధీనగర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ప్రియాంక, ఎంపీ డీకే అరుణలను కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. సమస్యలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని, వినతిపత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించాలని కోరారు.

లిజర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం అవసరం

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు నక్క శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన భద్రతతో పాటు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. గత నాలుగు దశాబ్దాల్లో మీడియా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. 24 గంటల వార్తా ప్రసారాలు, డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాల విస్తరణ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించేందుకు కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పనిచేస్తున్న పాత్రికేయులు, పాత్రికేయేతర మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జీవన వ్యయం, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలను సవరించి, ముద్రణ, ప్రసార, డిజిటల్ మీడియా ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు జారీ చేసి నగదు రహిత వైద్య సేవలు అందించాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, గురుప్రసాద్, కార్యదర్శులు అజీజ్ అహ్మద్‌ఖాన్, విటోబా, మహమ్మద్ తఖీ, కోశాధికారి మధుకర్, ప్రచార కార్యదర్శి సురేష్, విద్యాశాఖ కన్వీనర్ రాజేష్ పాల్గొన్నారు. కార్యవర్గ సభ్యులు వీరన్న, ఎల్లారెడ్డి, సురేష్‌గౌడ్, నరేందర్, విజయ్, ప్రవీణ్,అజీజ్‌ఖాన్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ఆనంద్, ఎశ్వంత్, మహమ్మద్ హుసేన్, నర్సింహా, అశోక్, బ్రహ్మానందరాజు, అశ్వక్, సురేష్, శ్రీనివాస్ తదితరులతో పాటు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జుట్టుకి పసుపు అప్లై చేయొచ్చా,
జుట్టు రాలడాన్ని తగ్గించి పెరిగేందుకు ఏం చేయాలి

జుట్టు సమస్యలు వెరీ కామన్. జుట్టు రాలడం, చుండ్రు, జిడ్డుగా మారడం ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడు ఉన్నాయి. అన్నింటికీ ప్రతీసారి హాస్పిటల్‌కి వెళ్లలేమని చాలా మంది ఇంటి చిట్కాలనే ఫాలో అవుతారు. అలాంటి ఇంటి చిట్కానే పసుపు రాయడం. ముఖానికి పసుపు రాస్తే కాస్తా నిగారింపు వచ్చినట్లుగా అనిపిస్తుంది. మరి జుట్టుకి రాస్తే ఏమవుతుంది. జుట్టుకి రాయడం వల్ల సమస్యలు దూరమై జుట్టు చక్కగా మెరుస్తుందా? కేశ సంరక్షణలో పసుపు ఎలా వర్క్ చేస్తుందో చూద్దాం. పసుపుని వంటల్లో వాడి ఆరోగ్యాన్ని కాపాడే పదార్థంగానే కాదు, అందానికి మేలు చేసే పదార్థమని చెబుతారు పూర్వీకులు. అందుకే, ముఖ వర్చస్సు పెరగడం దగ్గర్నుంచీ చిన్నచిన్న గాయలకి మందుగా ఇలా ఎన్నో రకాలుగా పసుపుని వాడతారు. అందానికి పసుపుని వాడినప్పుడు కేవలం చర్మానికి మాత్రమే పూస్తారనుకుంటాం. కానీ, దీని గుణాల కారణంగా కొన్ని రకాల జుట్టు సమస్యలు కూడా దూరమవుతాయి. పసుపులోని కర్కుమిన్ అనే సహజ సమ్మేళనంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు జుట్టు, తల చర్మ సంరక్షణలో కీ రోల్ పోషిస్తాయి. అందుకోసం మరి పసుపుని ఎలా వాడాలో చెబుతున్నారు డాక్టర్ షిరీన్ ఫర్టాడో (సీనియర్ కన్సల్టెంట్, మెడికల్ అండ్ కాస్మెటిక్ డెర్మటాలజీ, ఆస్టర్ సిఎమ్ఐ హాస్పిటల్, బెంగళూరు). పసుపు జుట్టుకి రాయడం ఏంటి అనుకోవద్దు. దీని వల్ల ఎన్నో లాభాలున్నాయి. ముందుగా చెప్పుకున్నట్లు పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. దీనిని తలకి రాస్తే స్కాల్ప్‌పై చికాకుని తగ్గించి, సాధారణ తల చర్మ ఆరోగ్యాన్ని కాపాడినవారవుతాం. ఏవైనా స్కాల్ప్ ప్రాబ్లమ్స్‌తో బాధపడేవారు డాక్టర్ సలహాతో పసుపుని స్కాల్ప్‌కి రాయొచ్చు. పసుపుని స్కాల్ప్ అండ్ హెయిర్‌కి రాస్తే జుట్టు రాలడం తగ్గి పెరుగుతందనుకోవడం పొరపాటే. దీనికి తగ్గ ఆధారాలు కూడా లేవు. కాబట్టి హెయిర్ గ్రోథ్ కోసం తలకి పసుపుని రాయాలనుకోవడం సరికాదు. పసుపు ఎప్పుడు కూడా స్కాల్ప్ సమస్యల్ని కాస్తా తగ్గించేందుకు హెల్ప్ చేస్తుంది. అన్ని సమస్యలకి ఇదే మెడిసిన్‌లా పని చేస్తుందనుకోవద్దని డాక్టర్ చెబుతున్నారు. పసుపుని తలకి ఎలా పడితే అలా రాయొద్దు. దీనిని రాయడానికి సరైన విధానం తెలిసి ఉండాలి. పసుపుని సాధారణ పెరుగు, అలోవెరా జెల్ లేదా ఏదైనా మీకు సూట్ అయ్యే హెయిర్‌మాస్క్‌లో మీ జుట్టుని బట్టి 1 టీస్పూన్, 2 టీస్పూన్ల పరిమాణంలో కలిపి అప్లై చేయాలి. ఒకేసారి ఎక్కువ పరిమాణం ఎప్పుడు కూడా మంచిది కాదు. కాబట్టి, మీ జుట్టు పొడవుని బట్టి తక్కువ పరిమాణంలోనే ట్రై చేయండి.

వాడే ముందు ప్యాచ్ టెస్ట్

పసుపు గాఢతని బట్టి చర్మం, జుట్టుపై మరకలు పడడం, తల చర్మం పొడిబారేలా చేయడం, చికాకు, అలర్జీ వంటి వాటికి కారణాలు కావొచ్చు. ముఖ్యంగా సున్నితమైన చర్మం, చుండ్రు సమస్యలతో బాధపడేవారికి సమస్య ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. ప్యాచ్ టెస్ట్ చేసినప్పుడు మంట, ఎరుపు, దురద, వాపు వంటివి ఉంటే వాడకోవడమే మంచిది. జుట్టు సమస్యల్ని దూరం చేసి బలంగా పెరిగేందుకు ముందుగా హెల్దీ డైట్ మెంటెయిన్ చేయాలి. తగినంత ప్రోటీన్, ఐరన్, జింక్, విటమిన్ డి, విటమిన్ బి12, ఇతర ముఖ్య పోషకాలున్న బ్యాలెన్స్‌డ్ ఫుడ్ తీసుకోవాలి. దీంతో పాటు హెయిర్ కేర్ ముఖ్యం. ఎప్పటికప్పుడు స్కాల్ప్‌ని క్లీన్ చేసుకోవాలి.

ముఖంపై ముడతలు రాకుండా ఉండాలంటే

పాటించాల్సిన అలవాట్లు

వయసు పెరగడం ఆపడం మన చేతుల్లో ఉండకపోవచ్చు.. కానీ వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యంగా ఉండేలా ఇప్పటి నుంచే జాగ్రత్త పడటం మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది. చాలామంది యాంటీ ఏజింగ్ అంటే చర్మంపై ముడతలు రాకుండా చూసుకోవడం లేదా ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు వాడటం అనుకుంటారు. అయితే ఈ ఆలోచన చాలా పొరపాటు. మరి ఆరోగ్యంగా వయసు పెరగడానికి వయసులో ఉన్నప్పటి నుంచే అలవాటు చేసుకోవాల్సిన విషయాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం. వయసు పెరుగుతుంటే చర్మంపై ముడతలు రావడం మాత్రమే కాదు.. శరీరంలోనూ ఎన్నో మార్పులు జరుగుతుంటాయి. అయితే వయసు పెరిగిన తర్వాతే ఆరోగ్యం గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. మనం 20, 30 ఏళ్ల వయసులోనే పాటించే కొన్ని అలవాట్లు తర్వాతి సంవత్సరాల్లో ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. యాంటీ ఏజింగ్ అంటే ఖరీదైన క్రీములు, సప్లిమెంట్స్ లేదా ప్రత్యేకమైన ట్రీట్‌మెంట్స్ మాత్రమే కాదు. యాంటీ ఏజింగ్ అంటే కేవలం యవ్వనంగా కనిపించడం కాదు.. వయసు పెరిగినా శరీరం చురుగ్గా, ఆరోగ్యంగా ఉండేలా వయసులో ఉన్నప్పటి నుంచే జాగ్రత్త పడటం. మనం రోజూ ఏం తింటున్నాం? ఎంతసేపు నిద్రపోతున్నాం? ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటున్నాం? శరీరాన్ని ఎంతవరకు కదిలిస్తున్నాం? వంటి సాధారణ విషయాలు కూడా హెల్తీ ఏజింగ్‌లో కీలక పాత్ర పోషిస్తాయి. మరి ఆరోగ్యంగా వయసు పెరగాలంటే ఏ విషయాల్లో శ్రద్ధ పెట్టాలి? తెలుసుకుందాం.

.కొంతమందికి రోజులో ఎన్ని సార్లు టీ, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్ తీసుకుంటున్నామో లెక్కే ఉండదు. అయితే అదనపు చక్కెరను ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని రీసెర్చ్‌గేట్ అధ్యయనం పేర్కొంది. అధిక చక్కెర వల్ల ఏర్పడే కొన్ని సమ్మేళనాలు శరీరంలోని ప్రోటీన్లపై ప్రభావం చూపవచ్చని నిపుణులు చెబుతున్నారు. అందుకే తీపి పూర్తిగా మానేయడం కంటే.. అవసరం లేని చక్కెరను క్రమంగా తగ్గించడం మంచి అలవాటు.

కడుపు ఆరోగ్యాన్ని మర్చిపోవద్దు

ఆరోగ్యం గురించి మాట్లాడేటప్పుడు గుండె, మెదడు, చర్మం గురించి ఆలోచిస్తాం కానీ.. గట్ హెల్త్‌ను చాలామంది పట్టించుకోరు. పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు మన రోగనిరోధక వ్యవస్థ, ఇన్‌ఫ్లమేషన్ వంటి ప్రక్రియలతో సంబంధం ఉంటుంది. పెరుగు, ఇతర ఫెర్మెంటెడ్ ఫుడ్స్‌ను సమతుల ఆహారంలో భాగంగా తీసుకుంటే మీ గట్ ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా ఆరోగ్యంగా వయసు పెరుగుతుంది. చర్మంపై ముడతలు అదుపులో ఉంటాయి.

ఒత్తిడి ఎక్కువైతే.. శరీరంపైనా ప్రభావమే

టెన్షన్ పడొద్దు అని చెప్పడం సులభమే కానీ.. ఆచరణలో అంత సులభం కాదు. పని, కుటుంబం, ఆర్థిక విషయాలు ఇలా ఎన్నో కారణాలతో ఒత్తిడి వస్తుంటుంది. అయితే దీర్ఘకాలిక ఒత్తిడిని నిర్లక్ష్యం చేయకూడదు. ఇది శరీరంపై, చర్మంపై ప్రభావం చూపుతుందని రాఎఆవఅఎవ ఇఅఅతీవష్ అధ్యయనం పేర్కొంది. విశ్రాంతి తీసుకోవడం, నచ్చిన పనులకు సమయం కేటాయించడం, క్రమం తప్పకుండా శారీరకంగా చురుగ్గా ఉండటం వంటి అలవాట్లు ఒత్తిడిని మెయింటేన్ చేయడంలో సహాయపడతాయి.

నిద్రను నిర్లక్ష్యం చేయవద్దు

ఇంకో వీడియో చూసి పడుకుంటా అంటూ రాత్రి నిద్రను ఆలస్యం చేయడం చాలామందికి అలవాటు. కానీ నిద్రను పదేపదే తగ్గించుకోవడం మంచిది కాదు. తగినంత నిద్ర మెదడు, రోగనిరోధక వ్యవస్థ, మెటబాలిజం వంటి శరీర విధులకు అవసరం. పెద్దలకు సాధారణంగా 7–9 గంటల నిద్ర అవసరం. వీలైనంతవరకు ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, మేల్కొనడం మంచి అలవాటు.

కండరాల బలం కాపాడుకోండి

వయసు పెరిగే కొద్దీ కండరాల బలం, శారీరక చురుకుదనం ముఖ్యంగా మారతాయి. అందుకే వయసుకు, ఆరోగ్య పరిస్థితికి తగిన వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలి. బలం పెంచే వ్యాయామాలతో పాటు రోజువారీ నడక వంటి శారీరక కార్యకలాపాలు కూడా ఉపయోగపడతాయి. అలాగే చేపలు, వాల్‌నట్స్, చియా, అవిసె గింజలు వంటి ఒమేగా–3 కొవ్వులు అందించే ఆహారాలను సమతుల ఆహారంలో చేర్చుకోవచ్చు. యవ్వనంగా కనిపించడానికి ఒక్క మ్యాజిక్ చిట్కా ఉండదు. ఇప్పటి నుంచే మొదలుపెట్టే ఆరోగ్యకరమైన అలవాట్లే భవిష్యత్తులో మనకు ఉపయోగపడతాయి.

TARAJYOTHI TELUGU DAILY
తారాజ్యోతి
తెలుగుదిన పత్రిక

హైదరాబాద్‌లో అక్టోబర్ 9 నుంచి
హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్

హైదరాబాద్ బ్యూరో , అక్టోబర్ 2 : పెళ్లి వేడుకలకు అవసరమైన ఫ్యాషన్, డిజైనర్ దుస్తులు, ఆభరణాలు తదితర ప్రత్యేక ఉత్పత్తులతో నిర్వహించనున్న హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ అక్టోబర్ 9, 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ--నోవాటెల్, హైటెక్ సిటీలో జరగనుందని నటి రితు చౌదరి పోస్టర్ లాంచ్ చేశారు , ఈ కార్యక్రమంలో నటి ప్రియాంక, మిస్ ఇండియా తెలంగాణ--2023 ఉర్మిళ చౌహాన్ తదితరులు పాల్గొని ఫ్యాషన్ షోకేస్‌లో సందడి చేశారు. పలువురు ఫ్యాషన్ ప్రియులు, ఫ్యాషన్ ఎంథూసియాస్ట్‌లు కార్యక్రమానికి హాజరయ్యారు. మూడు రోజుల పాటు జరిగే హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్‌లో వివాహ వేడుకలకు సంబంధించిన ఫ్యాషన్, ట్రెండ్స్‌ను ప్రదర్శించనున్నారు.

ఐటీ స్టాక్స్‌కు బిగ్ బూస్ట్!

-అసెంచర్ రిజల్ట్స్‌తో టీసీఎస్, ఇన్ఫీ, విప్రో షేర్లు దూసుకెళ్తాయా?

అమెరికా ఐటీ దిగ్గజం అసెంచర్ తాజాగా క్యూ4 ఫలితాల్ని ప్రకటించింది. క్లిష్ట పరిస్థితుల్లో కూడా అంచనాల్ని మించి రాణించగా భారత ఐటీ షేర్లపైనా సానుకూల అంచనాలు పెరిగాయి. అమెరికా మార్కెట్లో ఇప్పటికే విప్రో, ఇన్ఫోసిస్ ఏడీఆర్‌లు పుంజుకున్నాయి. దీంతో సోమవారం సెషన్‌లో భారతీయ ప్రధాన ఐటీ స్టాక్స్ టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించవచ్చని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సంస్థ, అమెరికా ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న అసెంచర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం క్యూ4 ఫలితాల్ని ప్రకటించింది. సాధారణంగా అసెంచర్ సెప్టెంబర్– ఆగస్ట్ ఆర్థిక సంవత్సరాన్ని పాటిస్తుంది. ఈ క్రమంలోనే ఆగస్ట్ 31తో ముగిసిన క్యూ4 ఫలితాల్ని తాజాగా ప్రకటించింది. 4లో అంచనాల్ని మించి రాణించింది. కంపెనీ 3.29 డాలర్లుగా ఉంది. ఇది మార్కెట్ అంచనాల కంటే 11 సెంట్లు ఎక్కువ. త్రైమాసిక ఆదాయం వార్షిక ప్రాతిపదికన 6.3 శాతం పెరిగి 18.7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది విశ్లేషకుల అంచనాల కంటే చాలా ఎక్కువ కావడం గమనార్హం. ఇంకా నాలుగో త్రైమాసికంలో కంపెనీ 22.2 బిలియన్ డాలర్ల విలువైన బుకింగ్స్ నమోదు చేసింది. ఏడాది కిందటితో పోలిస్తే ఇది 4 శాతం ఎక్కువ. ఈ క్రమంలోనే అంచనాల్ని మించి అసెంచర్ రాణించడంతో భారత్ ఐటీ కంపెనీల షేర్లపై మార్కెట్లో సానుకూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఒక్కసారిగా భారతీయ ఐటీ స్టాక్స్ ఫోకస్‌లోకి వచ్చాయి. అమెరికా మార్కెట్లో లిస్టయిన భారత ఐటీ కంపెనీల షేర్లలో ఇప్పటికే బలమైన కొనుగోళ్ల మద్దతు లభించింది. ఇన్ఫోసిస్ ఏడీఆర్, విప్రో ఏడీఆర్ అక్కడ 6 శాతానికిపైగా పెరిగాయి. దీంతో భారత స్టాక్ మార్కెట్లు సోమవారం తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి ఐటీ షేర్లలో గ్యాప్ అప్ ఓపెనింగ్ ఉండొచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

అమెరికా మార్కెట్ ఎందుకు కీలకం? భారతీయ ఐటీ కంపెనీలకు అమెరికా మార్కెట్ చాలా కీలకంగా ఉంది. నిపుణుల ప్రకారం భారత ఐటీ కంపెనీలకు వచ్చే సగటు వ్యాపార ఆదాయంలో 50 శాతానికిపైగా అమెరికా నుంచే వస్తోంది. అందుకే అమెరికా ఐటీ రంగంలో క్లయింట్స్ ఖర్చు, కొత్త టెక్నాలజీ ప్రాజెక్టులు, ఐటీ సేవలకు డిమాండ్ వంటి అంశాలు భారత కంపెనీల ఫలితాలపై ప్రభావం చూపిస్తాయి. అవినాష్ మెంటార్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు అవినాష్ గోరక్షర్ ప్రకారం– అసెంచర్ బలమైన ఫలితాల తర్వాత అమెరికా మార్కెట్లో భారత ఐటీ షేర్లలో కొనుగోళ్లు పెరగడం, దేశీయ ఐటీ స్టాక్స్‌కు కూడా సానుకూల సంకేతంగా చూడొచ్చు.

చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం
ప్రతి ఒక్కరి బాధ్యత: జి. సృజన ఐఏఎస్

చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత: జి. సృజన ఐఏఎస్

హైదరాబాద్ బ్యూరో అక్టోబర్ 2 : మన చేనేత కళలను మనమే ప్రోత్సహించాలని, చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా ధరించాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ఇండియన్ సిల్క్ గ్యాలరీ' చేనేత వస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. దసరా, బతుకమ్మ, దీపావళి తదితర పండుగలు, శుభకార్యాలకు అనువైన చేనేత చీరలు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చేనేత వస్త్రకళ భారతీయ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని, భారతీయ వస్త్రాలకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందన్నారు. చేనేతకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరవేసే లక్ష్యంతో ప్రదర్శన ఏర్పాటు చేసిన నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్‌కుమార్‌లను ఆమె అభినందించారు. అనంతరం ప్రదర్శనలోని వస్త్రాలను తిలకించి చేనేతకారులను ప్రశంసించారు. దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన చేనేతకారులు సిల్క్, కాటన్, డిజైనరీ వస్త్రాలతో సుమారు 80 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబర్ 11 వరకు ప్రదర్శన వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

మోతీనగర్‌లో చేనేత, హస్తకళల మేళా

హైదరాబాద్ బ్యూరో, అక్టోబర్ 2 : దేశంలోని వివిధ రాష్ట్రాల సంప్రదాయ చేనేతవస్త్రాలు, హస్తకళలను ఒకే చోట అందుబాటు లోకి తీసుకురావడం అభినందనీయమనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాను ఆయన ప్రారంభించారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్ శారీస్‌తో పాటు డిజైనర్ వేర్, హ్యాండీక్రాఫ్ట్ ఉత్పత్తులు మేళాలో అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు మహ్మద్ సాబేర్ అలీ, అక్బర్ అలీ తెలిపారు. ఈ ప్రదర్శన వచ్చే నెల 1వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుందని వెల్లడించారు.

హైదరాబాద్‌లో
'షోబోట్ సోషల్' గ్రాండ్ లాంచ్

హైదరాబాద్ బ్యూరో , అక్టోబర్ 2 : ఖాజాగూడలో 'షోబోట్ సోషల్ --పికిల్ డిస్ట్రిక్ట్ ఐ మడికేరి క్రాఫ్ట్ కాఫీ'ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. స్పోర్ట్స్,కాఫీ, హాస్పిటాలిటీని ఒకే వేదికపై అందించేలా షోబోట్ సోషల్‌ను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జయేష్ రంజన్, ఐఏఎస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన,ఐఏఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్, మాజీ ఒలింపియన్‌టెన్నిస్ క్రీడాకారుడు విష్ణు వర్ధన్, క్రీడాకారిణి సాత్విక సమ, పికిల్‌బాల్ వరల్డ్ కప్ పతకవిజేత ప్రశాంతి, తెలంగాణ పికిల్‌బాల్ అసోసియేషన్ సభ్యుడు వంశీ తదితరులుపాల్గొన్నారు. షోబోట్ సోషల్ వ్యవస్థాపకుడు సందీప్ సిన్హా, సహ వ్యవస్థాపకురాలు తప్తి దత్తా, మడికేరి క్రాఫ్ట్ కాఫీ వ్యవస్థాపకురాలు సరితా సర్కార్‌తో పాటు పలువురు క్రీడా రంగ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదు

● డీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కనకం విద్యాసాగర్ తీవ్ర ధ్వజం

కరీంనగర్ టౌన్, అక్టోబర్2: సిరిసిల్ల పట్టణంలో ఇటీవల జరిగిన బీఆర్ఎస్ ప్రెస్‌మీట్‌లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలు దళిత సమాజాన్ని, వారి ఆత్మగౌరవాన్ని తీవ్రంగా అవమానించే విధంగా ఉన్నాయని డీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కనకం విద్యాసాగర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కనకం విద్యాసాగర్ మాట్లాడుతూ గౌరవ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై జరిగిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు మేరకు దళిత సంఘాలు, నాయకులు నిరసన కార్యక్రమం దండోరా చేపట్టారని తెలిపారు. అలాంటి పవిత్రమైన కార్యక్రమానికి వెళ్లిన దళితులను అవమానిస్తూ, "అక్కడ దళితులు లేరు, ఇతర సామాజిక వర్గాల వారే వచ్చారు" అని రసమయి బాలకిషన్ మాట్లాడటం బాధాకరమన్నారు. దళితుల ఐక్యతను ప్రశ్నించే హక్కు రసమయికి లేదని, నిజంగా దళితులు పాల్గొనలేదని భావిస్తే ఆయన ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. దాదాపు నెల రోజుల క్రితం జరిగిన ఘటనపై రసమయి బాలకిషన్ ఇప్పుడు మాట్లాడటం వెనుక అంతర్యమేమిటని, దండోరా కార్యక్రమం జరిగినప్పుడే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దళిత సమాజం ఎవరి రాజకీయ ప్రయోజనాలకో ఉపయోగపడే ఓటు బ్యాంకు కాదని హితవు పలికారు. మానకొండూర్ నియోజకవర్గంలో పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన రసమయి బాలకిషన్, తన పదవీకాలంలో దళిత బంధు, ఎస్సీ సంక్షేమం, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో దళితుల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన లెక్కలు చెప్పాలని విద్యాసాగర్ డిమాండ్ చేశారు. గతంలో పార్టీ క్యాంప్ ఆఫీస్ ముందు దళితులు మరణించిన ఘటనలపై సమగ్ర విచారణ జరగాలన్నారు. అదేవిధంగా, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు ఉన్నటువంటి ప్రత్యేక భూములు, ఫార్మ్‌హౌస్‌లు, హైదరాబాద్‌లోని ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధమైన విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. ఇది పారదర్శకమైన ప్రక్రియ కావాలని స్పష్టం చేశారు. తాను ఎవరిపైనా వ్యక్తిగత కక్షతో మాట్లాడటం లేదని, కేవలం దళిత సమాజ ఆత్మగౌరవం కోసమే ప్రశ్నిస్తున్నానని విద్యాసాగర్ పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో దళితుల మధ్య చిచ్చు పెట్టే వ్యాఖ్యలు మానుకొని, సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని రసమయికి సూచించారు. దళితుల గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు ఎక్కడి నుంచి వచ్చినా ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టబద్ధంగా ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు.

రోడ్డు పక్కనే వ్యర్థాల దహనం - పొగతో ప్రజలకు అవస్థలు

● గొల్లపల్లి పత్తి నూనె మిల్లు నిర్వాకంపై గ్రామస్తులు, రైతుల ఆగ్రహం ● పంట పొలాలపై బూడిద.. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్

పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి మండలం సబితం గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి శివారులో పత్తి నూనె మిల్లు యాజమాన్యం వ్యర్థాలను రోడ్డు పక్కన పడేసి బహిరంగంగా దహనం చేస్తోందని గ్రామస్తులు, రైతులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే వ్యర్థాలను గుట్టలుగా పోసి నిప్పంటించడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ, దుర్వాసన వ్యాపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **పొగతో ప్రయాణికులకు ఇబ్బందులు:** నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే రహదారి పక్కనే వ్యర్థాలను కాల్చడం వల్ల ప్రయాణికులు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గాలి వీచినప్పుడు పొగ సమీప గ్రామాల్లోకి వ్యాపిస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **పంటలపై బూడిద.. రైతుల్లో ఆందోళన:** వ్యర్థాల దహనం కారణంగా వెలువడుతున్న బూడిద సమీపంలోని పంట పొలాలపై పడుతోందని రైతులు వాపోతున్నారు. దీనివల్ల పంటలకు నష్టం కలిగే అవకాశముందని, భూమి సారంపై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు. పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న బహిరంగ వ్యర్థాల దహనాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరుతున్నారు. ఫిర్యాదు చేసిన స్పందన కరువు: సమస్యపై గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. రహదారి పక్కన వ్యర్థాలు వేయడం, బహిరంగంగా దహనం చేయడాన్ని అరికట్టి, ప్రజల ఆరోగ్యంతో పాటు రైతుల పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధి హామీ కూలీలకు నష్టం కలిగించే వీవీజీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలి

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్

నల్గొండ ప్రతినిధి, : అక్టోబర్ 2: గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కూలీలకు నష్టం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీవీజీ రామ్‌జీ పథకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, నిడమనూరు మండల అధ్యక్షుడు కొంచెం శేఖర్, కార్మిక సంఘం జిల్లా నాయకులు కోమండ్ల గురువయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిడమనూరు మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభల సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. వీవీజీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న విధానంలోనే ఉపాధి హామీ పనులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గ్రామసర్పంచ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. మండలంలోని సూరేపల్లి, నిడమనూరు, వేంపాడు గ్రామాల్లో గ్రామసభల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం జీవనాధారంగా ఉందన్నారు. అలాంటి పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు కూలీలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొత్త విధానాల వల్ల గ్రామీణ పేద కూలీలు పని దినాలను కోల్పోయి, కనీస వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీ పథకానికి సంబంధించిన నిధుల విషయంలో రాష్ట్రాలపై అదనపు భారం మోపడం సరికాదని వారు అన్నారు. గతంలో మాదిరిగానే ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం అధిక స్థాయిలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. క్రమంగా నిధులను తగ్గించడం, రాష్ట్రాలపై ఆర్థిక భారం పెంచడం వల్ల పథకం అమలు బలహీనపడే ప్రమాదం ఉందన్నారు. కూలీలకు పని కల్పించడం, సకాలంలో వేతనాలు చెల్లించడం, ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు లభిస్తున్న హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వీవీజీ రామ్‌జీ పథకాన్ని ఉపసంహరించుకుని, గతంలో అమలులో ఉన్న విధానంలోనే ఉపాధి హామీ పనులను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంపటి మహేష్, నడ్డి నాగరాజు, బీసీ, ప్రజాసంఘాల నాయకులు సంకూరి రాంబాబు, జానపాటి గణేష్, లింగయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల పక్షాన బలంగా నిలబడే నాయకత్వం కావాలి

అందుకే మొగుళ్ళ రాజిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

మహేశ్వరం అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కేఎల్ఆర్

మహేశ్వరం అక్టోబరు 02,: ఆర్టీసీ కార్మికుల పక్షాన బలంగా నిలబడే నాయకత్వాన్ని ఆర్టీసీ కార్మికులు ఎన్నుకోవాలని మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ డిపో లో ఆర్టీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ యూనియన్ ప్రెసిడెంట్ మొగుళ్ల రాజిరెడ్డి చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి ఎన్నికల ఇన్చార్జి బొంతు రామ్మోహన్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులే సంస్థకు వెన్నుముక్కలాంటివారని కొనియాడారు. ఎండ వాన లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ నిత్యం లక్షలాది మంది ప్రయాణికులకు రవాణా సేవలు అందిస్తున్న కార్మికుల సమస్యలు హక్కుల సంక్షేమం పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసీ యూనియన్ ఎన్నికలు కార్మికుల భవిష్యత్తుకు సంబంధించిన ముఖ్యమైన అంశమని ఆయన తెలిపారు. మహేశ్వరం ఆర్టీసీ డిపోలో రానున్న మూడు నెలల్లో సీసీ వేయిస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.. కావున బాణం గుర్తుకు ఓటు వేసి మొగుళ్ల రాజిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, కాకి ఈశ్వర్, జిల్లా కార్యదర్శి నేనవత్ రాజు నాయక్, మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, ఐఎన్టియుసి అధ్యక్షుడు నడికుడ శివ, తుమ్మలూరు ఉప సర్పంచ్ సంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి...

కొంపల్లి, అక్టోబర్ 2, : కొంపల్లి సర్కిల్--56 కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం, అహింస, శాంతి మార్గాల్లో గాంధీజీ అందించిన సేవలను అధికారులు, సిబ్బంది స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ సీహెచ్. వేణు, డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) ఎం. తిరుపతి, శానిటరీ సూపర్‌వైజర్ పోతారెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి

గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి : మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ టౌన్,అక్టోబర్2: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గాంధీజీ చూపిన అహింస, సత్యం, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జానిమియా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీజీకి నివాళులర్పించారు.

క్రీడలతోనే పోలీసుల్లో నూతన ఉత్సాహం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పోలీస్ క్రీడాపోటీల్లో సత్తా చాటి 7 పతకాలు సాధించిన రామగుండం క్రీడాకారులు

గోదావరిఖని క్రైమ్ : క్రీడలతోనే పోలీసుల్లో నూతన ఉత్సాహం లభిస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బందిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్లస్టర్--సి పోటీల్లో కాళేశ్వరం జోన్--1 తరఫున ప్రాతినిధ్యం వహించిన రామగుండం పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో సత్తా చాటి మొత్తం 7పతకాలు (1రజతం, 6 కాంస్యాలు) సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా విజేతలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో కమిషనరేట్ తరఫున మొత్తం 17 మంది క్రీడాకారులు బరిలోకి దిగగా.. టేబుల్ టెన్నిస్ విభాగంలో ఏసీపీ ప్రతాప్, డబ్ల్యూపీసీ ఎం. వనిత జోడీ, పీసీ ఎం. ఉదయ్ కిరణ్, డబ్ల్యూపీసీ కె. విజయ, కే. దీప జోడీ, డబ్ల్యూపీసీ ఎం. వనిత, కె. విజయ జోడీ, పీసీ డి. రాజేందర్, డబ్ల్యూపీసీ ఎం. వనిత జోడీలు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. అలాగే బ్యాడ్మింటన్ విభాగంలో కె. సురేష్ ఓపెన్ సింగిల్స్‌లో రజత పతకం, కె. సురేష్, కె. విజయ జోడీ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొనే సిబ్బందికి శారీరక, మానసిక దృఢత్వాన్ని అందించడంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, క్రీడాకారులను శాఖ పరంగా ఎప్పుడూ ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీసందీప్, ఆర్ఎస్ఐలు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యం, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

గోదావరిఖని క్రైమ్ : సత్యం, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, సత్యం, అహింసా మార్గాల్లో నడిచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, గాంధీజీ చూపిన సత్యం, అహింస, సహనం, ధర్మం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, గాంధేయ స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలకు న్యాయం, భద్రత, సేవలను అందించడంలో నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు మల్లేశం, శేఖర్, రమేష్, సీసీ సందీప్, ఆర్ఎస్ఐలు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, సభ్యులు వినోద్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలను ఆచరించాలి

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లి ప్రతినిధి : మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. "మహాత్మా గాంధీ దేశానికి చూపిన మార్గం నేటి తరానికి కూడా ఆదర్శం. ఆయన పాటించిన శాంతి, అహింస సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి. సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు మనమంతా కృషి చేయాలి. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్, కౌన్సిలర్ కొలిపాక సంపత్, కుక్క అశోక్, కుక్క కనకరాజు, ఎం.డి. షఫీ, నూనె వెంకటేష్, కుక్క అభినవ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుకు కొంపల్లి సతీష్ ఎంపిక

తిమ్మాపూర్, అక్టోబర్2: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లికి చెందిన కొంపల్లి సతీష్‌కు ఉత్తమ కళా పురస్కర్ జర్నలిస్ట్ అవార్డ్స్--2026" లభించింది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసీ సామాజిక అంశాలపై నిరంతరం వార్తా కథనాలు అందించడంలో సతీష్ చేసిన సేవలను గుర్తిస్తూ నిర్వాహకులు పురస్కారానికి ఎంపిక చేయగా సహచర జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు సతీష్ కు అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలపై పని చేస్తానని పేర్కొంటూ కొంపల్లి సతీష్ ఆనందం వ్యక్తం చేశారు.

ఓబీసీ కులగణన సాధనకై చలో శంషాబాద్

● గొల్లపల్లి రోడ్డులో అక్టోబర్ 4న భారీ బహిరంగ సభ ● మహేశ్వరం అసెంబ్లీ నుంచి భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలాలి ● మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్ పిలుపు

మహేశ్వరం, అక్టోబర్ 2: : ఓబీసీ కులగణన సాధనకై ఈ నెల 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి మహేశ్వరం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వట్టెల మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించడంలో కులగణన కీలకమైన అంశమని ఆయన పేర్కొన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే వారి జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన స్పష్టమైన గణాంకాలు అవసరమన్నారు. బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శంషాబాద్‌లో నిర్వహించనున్న ఓబీసీ కులగణన భారీ బహిరంగ సభకు సంబంధించి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేయడం, ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఓబీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభకు మహేశ్వరం మండలం నుంచి వెయ్యి మందికి పైగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను సభకు తరలించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్, ఆల్లే కుమార్, కూన యాదయ్య, చాకలి యాదయ్య, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

టి పి టి ఎఫ్ నగర శాఖ, అర్బన్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 02: టి పి టి ఎఫ్ ఆఫీస్: ది 02-9-2026 న ఉదయం 10 గంటలకు నగర శాఖ మరియు అర్బన్ మండల శాఖల నూతన కమిటీ ఎన్నికల నిర్వహణ కొరకు, అధ్యక్షులు నరసింహారావు మరియు నాగభూషణం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం స్థానిక టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టి పీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్. విజయ్, వై. పద్మ, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు పి.నాగిరెడ్డి, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వి. మనోహర్ రాజు హాజరైనారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విజయ్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అంతా గందరగోళ పరిస్థితుల్లో ఉన్నదని ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ ని నిర్వహిస్తున్నప్పటికీ ఒక స్పష్టమైనటువంటి విధివిధానాలు లేకుండా విద్యారంగాన్ని నడపడం చాలా శోచనీయమైనదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరో తరగతి మరియు తొమ్మిదో తరగతి పరీక్ష పేపర్లను బాహ్య మూల్యాంకనం మండల కేంద్రంలో చేయాలని అనడం సరి అయింది కాదని, దానికి తోడు ప్రతి పేపర్ కు మూడు రూపాయలు ఇస్తానని, చెప్పడం విడ్డూరంగా ఉందని, ఈ మూల్యాంకనం వలన పిల్లలలో గందరగోళ్ల పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బాహ్యమూల్యాంకన ప్రక్రియను విరమించుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచన చేశారు.ముఖ్యమంత్రి కి విద్యా శాఖ పట్ల ప్రేమ ఉంటే పదవ తరగతి పేపర్లు మూల్యాంకనం చేసినటువంటి పైసలు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. వై పద్మ మాట్లాడుతూ విద్యా శాఖలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టులను మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రమోషన్స్ చేపట్టి వెంటనే నింపాలని, పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు పి

నాగిరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లను ఇబ్బంది పెట్టటం సరి అయింది కాదని వారికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వి.మనోహర్ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగం మొత్తం కార్పోరేటీకరణ అయ్యిందని, కార్పొరేట్ శక్తుల చేతులలో బందీగా మిగిలిందని పేద పిల్లలకు అందించవలసిన ఉచిత, నాణ్యమైన విద్య అందడం లేదని ,ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించి నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగర శాఖ నూతన కమిటీ అధ్యక్షుడిగా బి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కే నరసింహ రావు, అర్బన్ మండల శాఖ అధ్యక్షునిగా కె. రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎం పుల్లయ్య ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు, రాష్ట్ర కౌన్సిలర్ కెవి, జిల్లా కార్యదర్శులు ఉమాదేవి కోటేశ్వరరావు, బావ్సన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం

● ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

రామగిరి,అక్టోబర్ 02: ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, జూలపల్లి సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్, గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు, నాగారం పోనగంటి కుమార్, రొంపిగుంట గుమ్మడి శ్రీనివాస్, సిద్ది పల్లె బంగారు కళ్యాణి మహేష్, గొల్లపల్లి షీలారపు మల్లయ్య, పెంచికలపేట పల్లె మాధవి నారాయణ, గ్రామపంచాయతీలో శుక్రవారం ఆధ్వర్యంలో ఉపాధి గ్రామసభ, మరియు గ్రామాల్లో చేయబోయే పనులు గతం చేసిన పనులపై గ్రామసభ లు జరిగాయి .గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను చేపట్టే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఉపాధి హామీ)లో చర్చించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలు, కూలీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. కూలీలకు నిరంతరం పని కల్పించడం, గ్రామంలో పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, కాలువల అభివృద్ధి, గ్రామ రహదారుల అభివృద్ధి తదితర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.అలాగే చేపట్టబోయే పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేసి, పనుల్లో పారదర్శకత పాటించాలని అధికారులు సూచించారు. కూలీలు పనికి హాజరయ్యే విధానం, కూలి చెల్లింపులు, పనుల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను తెలియజేసి అవసరమైన పనులను సూచించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ సభలో వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఉపాధి హామీ పనుల ప్రణాళిక

రూపొందించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉపసర్పంచును వార్డు సభ్యులు సంబంధిత అధికారులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంపత్ జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేత

సిరిసేడు సర్పంచ్ రేణుకుంట్ల శ్యామలకుమార్ సేవాభావం

ఇల్లందకుంట అక్టోబర్ 2 : గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా సిరిసేడు గ్రామ సర్పంచ్ రేణుకుంట్ల శ్యామలకుమార్ వైకుంఠ రథాన్ని గ్రామానికి అందజేశారు. తన అన్న కీ.శే. రేణుకుంట్ల సంపత్ జ్ఞాపకార్థంగా ఈ వైకుంఠ రథాన్ని గ్రామానికి సమకూర్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామలకుమార్ మాట్లాడుతూ.. తన తమ్ముడు ఎప్పటికైనా ప్రజాసేవలో ఉండాలని బలంగా కోరుకున్న తన అన్న సంపత్ ఇక ఈ లోకంలో లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన జ్ఞాపకార్థంగా గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా వైకుంఠ రథాన్ని అందజేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజల కోసం ఎల్లవేళలా ముందుండి సేవ చేస్తానని తెలిపారు.వైకుంఠ రథాన్ని గ్రామానికి అందజేసిన సర్పంచ్ శ్యామలకుమార్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్, ఉపసర్పంచ్ వంశీ, వార్డు సభ్యులు, కార్యదర్శి శ్రీను, కారోబార్ రాంబాబు, మాజీ ఎంపీటీసీ చిన్నరాయుడు, జేకే, దామోదర్, ముస్తఫా, షఫీ, శేఖర్, దాస్, అంజి, సంపత్, చిరంజీవి, జానీ, సాయి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజున యదేచ్ఛగా మాంసం విక్రయాలు....

పెద్దపల్లి ప్రతినిధి : గాంధీ జయంతి రోజున పెద్దపల్లి పట్టణంలోని మటన్ మాంసం వ్యాపారస్తులు జోరుగా మాంసం విక్రయాలు జరిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ అధికారులు ఇండ్ల వద్ద మాంసం అమ్ముతున్న వ్యాపారస్తులను గుర్తించి తూతూ మంత్రంగా జరిమానాలు విధించినట్లు సమాచారం. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచి వ్యాపారస్తులకు జరిమానాలు విధించడంలో ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాలని పలువురు చర్చించుకుంటున్నారు. గాంధీ జయంతి రోజున మాంసం విక్రయాలు జరుపకూడదని తెలిసినా కూడా వ్యాపారస్తులు అమ్మకాలు కొనసాగించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ జయంతి రోజున మాంస విక్రయించిన వ్యాపారస్తులను గుర్తించి వారి షాపుల లైసెన్సులు రద్దుచేసి, కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ను ఫోన్ లో సంప్రదించడానికి ప్రయత్నించగా ఫోన్ అందుబాటులో లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి

రామగిరి, అక్టోబర్ 02: కమాన్‌పూర్ మండల కేంద్రంలోని మార్కెట్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం కోసం మహాత్మా గాంధీజీ చేసిన పోరాటం ప్రపంచానికే ఆదర్శమన్నారు. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చూపిన అహింసా మార్గం కోట్లాది మందిని ఏకతాటిపైకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛత, సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం వంటి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా వెలగని సెంట్రల్ లైటింగ్

ప్రమాదకరంగా మారిన రాజాపూర్--లద్నపూర్ రహదారి

రామగిరి, అక్టోబర్ 02:-రాజాపూర్ నుంచి లద్నపూర్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ మూడు నెలలు గడుస్తున్నా విద్యుత్ కనెక్షన్ లేక నిరుపయోగంగా మారింది. ఈ రహదారిలో అనేక మూలమలుపులు ఉండటంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెలుగులు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఆర్‌అండ్‌బీ అధికారులు విద్యుత్ కనెక్షన్ ఇప్పించి సెంట్రల్ లైటింగ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని, ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మూడు నెలలుగా లైటింగ్ నిరుపయోగంగా ఉండటంతో ప్రభుత్వ నిధులు వృథా అయ్యే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి

గాంధీ జయంతి వేడుకల్లో మహేశ్వరం ఎంపిడిఓ ఎన్ శారదమ్మ

మహేశ్వరం అక్టోబరు 02,: గ్రామాలలో ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మహేశ్వరం ఎంపీడీవో శారదమ్మ పేర్కొన్నారు. శుక్రవారంమహేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహేశ్వరం మండల ఎంపీడీవో శారదమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహాత్మా గాంధీ జయంతి అనంతరం వి బి జి రాంజీ గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు పారిశుధ్యం తాగునీరు అంతర్గత రహదారులు డ్రైనేజీ తదితర అంశాలకు సంబంధించి వీబి రాంజీ నిధుల ద్వారా చేపట్టేందుకు గ్రామ సభలో గుర్తించమన్నారు. మహాత్మా గాంధీ చూపిన గ్రామ స్వరాజ్యం పరిశుభ్రత ప్రజల భాగస్వామ్యం స్ఫూర్తితో మహేశ్వరం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ ప్రజల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ, కాడేమోని స్వాతి ప్రభాకర్, కాకి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఘన నివాళులు

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీజీ, భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా భారతీయ నవజీవన్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పోటీ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బండి శ్రీనివాస్ శ్రీ సన్ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాస్ శ్రీ సన్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, శాంతి, మానవత్వం, ప్రజాసేవకు ప్రాధాన్యతనిచ్చిన మహనీయుడిగా, భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించారని పేర్కొన్నారు. అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి గారు సరళత, నిజాయితీ, క్రమశిక్షణ, కర్తవ్యనిబద్ధతకు ప్రతీకగా ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. దేశ రక్షణలో సైనికుల పాత్రను, దేశ ఆహార భద్రతలో రైతుల పాత్రను ప్రతిబింబించే "జై జవాన్ -- జై కిసాన్" అనే సందేశం ఆయనతో చిరస్థాయిగా అనుసంధానమైందని పేర్కొన్నారు. "గాంధీజీ మనకు సత్యం, అహింస, శాంతి మరియు మానవత్వం విలువలను గుర్తుచేస్తే, లాల్ బహదూర్ శాస్త్రి, సరళత, నిజాయితీ, కర్తవ్యనిబద్ధత, దేశసేవకు ప్రాధాన్యతను చాటి చెప్పారు. ఇద్దరు మహనీయుల జీవితాలు ప్రజా జీవితంలో విలువలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తాయి." అని బండి శ్రీనివాస్ శ్రీ సన్ అన్నారు.దేశ నిర్మాణంలో రైతులు, సైనికులు, కార్మికులు, ఉద్యోగులు, యువత, మహిళలు మరియు ప్రతి పౌరుడి పాత్ర ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. సమాజంలో శాంతి, పరస్పర గౌరవం, బాధ్యత, మానవత్వం, ప్రజాసేవ వంటి విలువలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు."గాంధీజీ చూపిన సత్యంఅహింస మార్గం, శాస్త్రి చూపిన సరళతకర్తవ్యనిబద్ధత భారత ప్రజా జీవితానికి చిరస్థాయి విలువలు. ఈ ఇద్దరు మహనీయుల జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను." అని బండి శ్రీనివాస్ శ్రీ సన్ తెలిపారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు....

కరీంనగర్ టౌన్, అక్టోబర్2: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావడం సరైన కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికులకు పని లేక ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే ఉపాధి హామీ పనిని కొనసాగించాలని వి బి జి రామ్ జి చట్టాన్ని కూడా రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యథావిధిగా కొనసాగించాలని 200 రోజులు పని దినాలు రోజు కూలి 600 ఇవ్వాలని గతంలో ఉన్న కూలీల హక్కులను కల్పించాలని ఉపాధికి కేటాయించిన బడ్జెట్లో 40 శాతం పైబడి డబ్బులను సిసి రోడ్లకు మెటీరియల్ కోసం కేటాయించి కూలీలకు కడుపు కొట్టే విధంగా తెచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్

రామగిరి, అక్టోబర్ 02:- జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం మంథనిలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రంసమర్పించారు.ఈసందర్భంగా అంకరి కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, జర్నలిస్టు కుటుంబాలకు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, మంథని ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు బస్సు పాస్ పాస్ సౌకర్యం తో పాటు టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని, సీనియర్ సిటిజన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జర్నలిస్ట్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కు మరో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు, సీనియర్ జర్నలిస్టు కొమురోజు చంద్రమోహన్, లక్కాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా జెమిని సురేష్ హీరోగా నటించిన "ఆత్మకథ" చిత్ర ఆడియో లాంచ్

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 02: వారాహి ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సోమేష్ నిర్మాతగా శ్రీనివాస్ బండ్రెడ్డి రచనా దర్శకత్వంలో రానున్న చిత్రం ఆత్మ కథ -- యాన్ అన్ టోల్డ్ స్టోరీ. జెమిని సురేష్ హీరోగా రూప హీరోయిన్ గా చేయగా సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి, శ్రీనివాస్ నాయుడు, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ తదితరులు కీలకపాత్రలు పోషించారు. శ్రేయాంశ్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేశారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, రిథమ్ స్టూడియో ఇన్చార్జి కొల్లి రామకృష్ణ, అలాగే కూనపరెడ్డి అవినాష్ చేతుల మీదగా హనుమాన్ మ్యూజిక్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ మ్యూజిక్ లేబుల్ లో మొదటిగా ఆత్మకథ చిత్ర పాటలు ఉండేలా ఆత్మకథ ఆడియోను ప్రముఖ సంగీత దర్శకులు ఆర్ పి పట్నాయక్, రఘు కుంచె చేతుల మీదగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. నా మిత్రుడు కోనపురెడ్డి అవినాష్ ప్రారంభించిన హనుమాన్ మ్యూజిక్ మొదలు పెట్టడం చాలా సంతోషంగా ఉంది. శ్రీనివాస్ దర్శకత్వంలో ఆత్మకథ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అవినాష్ మాకు బాగా కావలసిన వ్యక్తి. ఆయనకు ఈ లేబుల్ ద్వారా మంచి పేరు రావాలని కోరుకుంటూ ఆల్ ది బెస్ట్" అన్నారు. సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ మాట్లాడుతూ... "నేను ఈ కార్యక్రమానికి రావడానికి ముఖ్య కారణం సురేష్. ఈ సినిమా కథ నాకు దర్శకులు చెప్పినప్పుడు నాకు చాలా సర్ప్రైజ్ గా అనిపించింది. ఈ సినిమాకి హీరో సమ్మెట గాంధీ. ఆయన పాత్ర చాలా బావుంటుంది. శ్రేయాస్ కు ఆల్ ది బెస్ట్. హనుమాన్ మ్యూజిక్ ద్వారా చిన్న నిర్మాతలకు అండగా వచ్చారు. మీకు మేము అన్ని విధాలుగా సహకరిస్తాము" అన్నారు. సంగీత దర్శకుడు రఘు కుంచె మాట్లాడుతూ... "ముందుగా సంగీత దర్శకుడు శ్రేయస్ కు ఆల్ ద బెస్ట్. హనుమాన్ మ్యూజిక్ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సురేష్ నటిస్తున్న ఆత్మ కథ చిత్ర సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను. సినిమా ఇండస్ట్రీ ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉంది, నిర్మాతను కాపాడుకోవాలి. శ్రీనివాస్ కి ఈ సినిమాతో మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్" అన్నారు. రిథమ్ స్టూడియో ఇన్చార్జి కొల్లి రామకృష్ణ మాట్లాడుతూ... "శ్రీనివాస్ కథ, దర్శకత్వం చాలా బావుంటాయి. ఈ సినిమా నేను చూసాను, చాలా బాగా చేశారు. సంగీతం అందించిన శ్రేయాస్ రీరికార్డింగ్ కూడా బాగా చేశారు. హనుమాన్ మ్యూజిక్ వారికి మంచి విజయం రావాలని, సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు రక్షిత్ మాట్లాడుతూ "శ్రీనివాస్ నాకు బాగా తెలుసు. అవినాష్ చిన్న సినిమాల కోసం హనుమాన్ మ్యూజిక్ స్థాపించడం గొప్ప విషయం. సినిమాలకు ఇది మంచి ప్రోత్సాహం. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్" అన్నారు. నటుడు నాగ మహేష్ మాట్లాడుతూ "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. సంగీతం సముద్రం లాంటిది. శ్రేయాస్ చాలా సున్నా వయసులోనే అటువంటి సంగీతంలో మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఆత్మకథ సినిమాలో నేను మంచి పాత్ర పోషించాను. సినిమా చాలా బావుంటుంది. సినిమాకు మంచి విజయం వస్తుందని నా నమ్మకం. హనుమాన్ మ్యూజిక్ ద్వారా అవినాష్ కి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. సురేష్ కి ఈ సినిమా పెద్ద హిట్ గా నిలవాలని కోరుకున్నాను" అన్నారు. నటుడు సమ్మెట గాంధీ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ముందుగా సురేష్ కి, అలాగే దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. సినిమా కథలో నా పాత్ర విన్నప్పుడు సినిమాలో నా పాత్ర ఎంతో ముఖ్యం అని అర్థం అయింది. నాకు రాజన్న, వకీల్ సాబ్, రెక్కీ తర్వాత అంత గొప్ప పాత్ర ఆత్మకథ సినిమాలో ఉంటుంది. శ్రేయాస్ కూడా మంచి భవిష్యత్ ఉంది. నిర్మాతకు ఈ సినిమాతో కనకవర్షం కురవాలని కోరుకుంటున్నాను" అన్నారు. సంగీత దర్శకుడు వారాహి శ్రేయాస్ మాట్లాడుతూ... "మా సినిమాను హనుమాన్ మ్యూజిక్ లో యాడ్ చేసినందుకు థాంక్స్. దర్శకులు నాతో బాగా పని చేసేలా చేశారు. మా గురువు కి, మీడియా వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. శ్రేయాస్ నిర్మాతకు కొడుకు అని కాదు, అతను ఏం చేయగలడో కూడా చూసాను. ఈ సినిమాకు సంగీతం అందించేందుకు చాలా కష్టపడ్డాడు. అతనికి నా దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయి. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున థాంక్స్" అన్నారు. హనుమాన్ మ్యూజిక్ ఎండి అవినాష్ కూనపరెడ్డి మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ పేరుపేరున నా ధన్యవాదాలు. హనుమాన్ మ్యూజిక్ ప్రారంభించడం నాకు చాలా సంతోషంగా ఉంది. రఘుపతి మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఈ కంపెనీ ప్రారంభించడం జరిగింది. హనుమాన్ మ్యూజిక్ ద్వారా అన్ని సినిమాలను ప్రోత్సహించబోతున్నాము. ఈ సినిమా మంచి సక్సెస్ కావాలని, శ్రీనివాస్ కి మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు. హీరోయిన్ రూప మాట్లాడుతూ "మా సినిమా ఒక చిన్న కథ. నాకు మొదటిసారి అవకాశం ఇచ్చిన నడుచకుడు శ్రీనివాస్ కి థాంక్స్. ఈ సినిమాను అందరూ ఆదరించాల్సిందిగా కోరుకుంటున్నాను. నాతో కలిసి నటించిన తోటి నటీనటులకు, నిర్మాతకు థాంక్స్. శ్రేయాస్ కు ఆల్ ది బెస్ట్" అన్నారు. హీరో జెమిని సురేష్ మాట్లాడుతూ... "సినిమాలకు ఆడియో లాంచ్ కార్యక్రమాలు జరిగి చాలా రోజులు అయింది. ఇప్పుడు హనుమ మ్యూజిక్ ద్వారా నేను నటించిన ఆత్మకథ సినిమాతో మరోసారి ప్రారంభం కావడం చాలా సంతోషం అనిపించింది. దీనికి కారణమైన అవినాష్ కి థాంక్స్. ఆర్ పి పట్నాయక్, రఘు కుంచె ఈ కార్యక్రమానికి హాజరుకావడం సంతోషంగా ఉంది. శ్రేయాస్ ఈ సినిమాకు మంచి సంగీతం ఇచ్చాడు. నిర్మాత సోమేష్ ఈ సినిమా చేసినందుకు థాంక్స్. దర్శకుడు శ్రీనివాస్ నాకు హీరోగా అవకాశం ఇచ్చినందుకు థాంక్స్, అది నా కల, నా కలను ఆయన నెరవేర్చారు. ఈ సినిమా ప్రత్యేకంగా ఉండబోతుంది. ఈ కథకు సమ్మెట గాంధీ కీలక పాత్ర పోషించారు. సినిమాలో నటించి, సినిమా కోసం పని చేసిన అందరికీ చాలా థాంక్స్. భవిష్యత్తులో ఆడియో వేడుకలు జరగేలా చిన్న సినిమాలకు అండగా హనుమాన్ మ్యూజిక్ ఉండబోతుంది. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ, అలాగే మీడియా వారికి ప్రత్యేకంగా థాంక్స్" అన్నారు. నటీనటులు : జెమిని సురేష్, రూప, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ, సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి, శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి

ధర్మపురి, అక్టోబర్ 2, : గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ధర్మపురి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావు సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నాగలక్ష్మి మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, శాంతి, ఐక్యత, పరిశుభ్రత మరియు ప్రజాసేవకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని ఆమె తెలిపారు. అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన చూపిన సత్యం మరియు నైతిక విలువలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా ధర్మపురి పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆరోగ్యకరంగా మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు, పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు తదితరులు మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పిన్న శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సత్యమే ఆయుధం.. అహింసే మార్గం

పొత్కపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

బ్యూరో,: సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్య స్ఫూర్తిని అందించిన మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం యూత్ మండల అధ్యక్షులు పుల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో, పొత్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి రాజకుమార్ సారథ్యంలో కార్యక్రమం జరిగింది. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీజీ పాటించిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి చంద్రమోహన్, కోశాధికారి పుల్లూరి రజినీకాంత్, సెక్రటరీ వేనిషెట్టి శ్రీధర్ లతో పాటు కులసంఘస్తులు ఆకుల సంపత్, పుల్లూరి భాస్కర్, ఇరుకుల్ల శ్రీనివాస్, పుల్లూరి శేషికుమార్, సాయి, మదన్ మోహన్, పుల్లూరి కుమార్, పుల్లూరి వెంకటేశ్వర్లు, కండెం కైలాసం, సుద్దాల వెంకటేశ్వర్లు, గర్రెపల్లి సాయి గణేష్, కండెం మణితేజ, ఎలుగూరి చైతన్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ

పటాన్ చేరులో ఘనంగా గాంధీ మహాత్ముడి జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు, ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పటాన్ చేరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ లో గల మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస పద్ధతుల ద్వారా దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహోన్నత నాయకుడు మాత్మ గాంధీ అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. నేటి తరాలకు మహాత్మా గాంధీ చరితను తెలియజేసే విధంగా ప్రతి గ్రామపంచాయతీ ఆవరణలో విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, హమీద్, నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబుకు జాతీయ స్థాయి పురస్కారం

జమ్మికుంట అక్టోబర్ 02 : సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్‌లో, జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు ప్రతిష్టాత్మక "సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్" అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం రోజున, హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సిగ్మా అకాడమీ ప్రధాన కార్యదర్శి కోరముళ్ళ జనార్ధన్, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంసీ శేఖర్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. దీనికితోడు, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సిగ్మా అకాడమీ నిర్వహించనున్న ఫోటోగ్రఫీ ప్రదర్శనకు గాను, రాంబాబు "సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెంట్ ఎగ్జిబిటర్" అవార్డును కూడా సొంతం చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ఫోటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతున్న రాంబాబు, గిరిజనులు, ఆదివాసీల జీవనశైలి, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు, ప్రకృతి రమణీయతలను తన కెమెరా కంటితో ఆవిష్కరించడంలో ప్రత్యేక శైలిని చాటుకుంటున్నారు. గతంలో 2007, 2010లలో లంబాడీ జీవనశైలి చిత్రాలతో జిల్లా స్థాయిలో, 2011లో వరంగల్ రాష్ట్రస్థాయి పోటీల్లో, 2016 ఖమ్మం జాతీయ ఫోటో వర్క్‌షాప్ పర్యాటక విభాగంలో ద్వితీయ స్థానం పొందిన ఆయన, ఇటీవల కేబీఆర్ పార్కులో అటవీ శాఖ నిర్వహించిన "కెమెరా కళ్ళు" పోటీల్లో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి, 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ పోటీల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో తృతీయ బహుమతి సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రాంబాబును పలువురు ఫోటోగ్రాఫర్లు, స్థానికులు అభినందించారు.

పేగు బంధం కాదిది.. పేరు బంధం! ఒకే పేరు.. వందలాది ఆత్మీయతలు

● శ్రీనివాస్ మిత్రుల తృతీయ వార్షికోత్సవానికి కోరుట్ల వేదిక ● పేరుతో మొదలైన పరిచయం ● సేవతో బలపడుతున్న బంధం ● ప్రత్యేక కథనం...

బ్యూరో,: పేగు పంచుకున్న బంధం కాదు.. ఒకే కుటుంబంలో పుట్టిన అనుబంధం కాదు.. ఇది ఒకే పేరు కలిపిన బంధం! 'శ్రీనివాస్' అనే పేరు చుట్టూ ఏర్పడిన పరిచయాలు.. ఆ పరిచయాలు కాస్తా ఆత్మీయతగా మారి.. ఆ ఆత్మీయత సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేస్తోంది. ఇదే శ్రీనివాస్ మిత్రుల ప్రత్యేకతగా నిలుస్తోంది. శ్రీనివాస్ నామంతో ఏర్పడిన ఈ ఆత్మీయ బంధాలను మరింత బలోపేతం చేస్తూ, సామాజిక ఐక్యతతో పాటు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న శ్రీనివాస్ మిత్రుల తృతీయ వార్షికోత్సవ వేడుకలు అక్టోబర్ 25న ఆదివారం కోరుట్లలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణంగా బంధుత్వం రక్త సంబంధంతో ఏర్పడుతుంది. కానీ ఇక్కడ మాత్రం పేరు ఒకటై.. మనసులు దగ్గరవుతున్నాయి. శ్రీనివాస్ అనే పేరుతో ఉన్నవారిని ఒక వేదికపైకి తీసుకురావడం, వారి మధ్య పరిచయాలను పెంచడం, సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. మూడేళ్ల ప్రయాణంలో ఆత్మీయ అనుబంధంతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని నిర్వాహకులు పేర్కొంటున్నారు. కోరుట్ల వేదికగా జరిగే ఈ వేడుకల్లో శ్రీనివాస్ మిత్రులు, సేవా సంస్థ సభ్యులు, సేవా బంధువులు, సలహా మండలి సభ్యులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు పాల్గొననున్నారు. "పేగు బంధం కాకపోయినా..పేరు బంధం పరిచయాన్ని ఇస్తే.. సేవా బంధం ఆ పరిచయాన్ని శాశ్వతం చేస్తుంది." అనే భావనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా.. ఒకే పేరు.. ఒకే వేదిక.. ఒక్కటైన ఆత్మీయత.. సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న శ్రీనివాసుల ఈ ప్రయాణం ప్రత్యేకంగా నిలుస్తోంది.

పట్టా, పహాణీ, రిజిస్ట్రేషన్ ఉన్నా భూభారతిలో నమోదు కాని రైతు భూమి

ఆవేదనలో రైతు రాజగోపాల్

రామగిరి,అక్టోబర్ 02:- సకల పత్రాలు ఉన్నప్పటికీ తన భూమి భూభారతి పోర్టల్ లో నమోదు కావడం లేదని మంథనికి చెందిన రైతు మంథని రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. మంథని మండలం, మంథని గ్రామంలోని సర్వే నెంబర్లు 1112/ఊ, 1112/దీ, 1112/జ, 1112/ఙ లలో ఒక్కో సర్వేలో 20 గుంటల చొప్పున మొత్తం 2 ఎకరాల భూమి తనకు చెందుతుందని తెలిపారు. ఈ భూమికి సంబంధించి 19-12-2011 నాడు 2209/2011 నెంబర్ తో సబ్ రిజిస్ట్రార్ మంథని వద్ద రిజిస్ట్రేషన్ అయిందని, పట్టా, పహాణీలలో తన పేరే పట్టాదారుగా నమోదై ఉందని పేర్కొన్నారు. ఈ సర్వే నెంబర్ దేవాదాయ భూమి కాదని, ఇందులో దేవాదాయ శాఖకు ఎలాంటి భూమి లేదని కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మంథని దేవాదాయ శాఖ ఇంచార్జ్ 26-08-2020 నాడు లెటర్ నెం ఆూ/బీూ/2020/1 ద్వారా లిఖితపూర్వకంగా నిర్ధారించారని తెలిపారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ భూభారతి పోర్టల్ లో తన పేరు నమోదు కాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నానని రైతు వాపోయారు. ఈ విషయమై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సీసీఎల్ఏ వెంటనే స్పందించి తన 2 ఎకరాల భూమిని భూభారతి పోర్టల్ లో నమోదు చేయించాలని రైతు మంథని రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు.

అప్పుల ఒత్తిడితో డ్రైవర్ ఆత్మహత్య



మేడ్చల్, అక్టోబర్ 02: అప్పుల ఒత్తిడితో మానసిక ఆందోళనకు గురైన ఓ డ్రైవర్ ఇంట్లో మృతి చెందిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గాంధీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ముక్కెర నర్సింహులు (39) భార్య కవిత (34), ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. నర్సింహులు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సుమారు ఆరు నెలల క్రితం కొత్త ఇంటిని నిర్మించడంతో అప్పులు ఏర్పడ్డాయి. దీంతో అప్పులు ఎలా తీర్చాలనే విషయమై కొంతకాలంగా మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో గురువారం రాత్రి అప్పుల విషయమై నర్సింహులు, అతని భార్య మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5 గంటలకు కవిత నిద్రలేచి చూడగా నర్సింహులు బెడ్‌రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. దీంతో ఆమె వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించింది. అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని నర్సింహులను పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం పోస్టుకార్డు ఉద్యమం

బ్యూరో, కరీంనగర్ : జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నగదు రహిత వైద్య కార్డులు మంజూరు చేయడంతో పాటు, జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు నివాళులర్పించారు. అనంతరం శాంతియుతంగా పోస్టుకార్డులపై తమ డిమాండ్లను రాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని గతంలో అమలైన విధంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వైద్య కార్డులు అందించాలని కోరారు. ప్రస్తుతం నిలిచిపోయిన జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి, మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న దశలవారీ ఉద్యమంలో భాగంగా ఈ పోస్టుకార్డు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్, సీనియర్ జర్నలిస్టు నాయకులు రామకృష్ణ, జర్నలిస్టులు వెంకటేష్, నేరెళ్ల శ్రీనివాస్, వడ్లకొండ భాస్కర్, అనిల్, పడాల రవి, డెస్క్ జర్నలిస్టు నాయకులు సుభాష్, సంపత్, ముద్రణా మాధ్యమ జర్నలిస్టులు రమేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దృశ్య మాధ్యమ ఛాయాగ్రాహకులు బాలకిషన్ రావు, రవి, నయీం, శేఖర్, నర్సింగ్, గౌతమ్, ఆంజనేయులు, వినయ్, కరీంనగర్ పట్టణ విలేకరులు రాంప్రసాద్, సుధాకర్, శ్రీధర్, హుజురాబాద్ సీనియర్ జర్నలిస్టులు కొండల్ రెడ్డి, యాదగిరి, కేదారి, మానకొండూర్

నియోజకవర్గ జర్నలిస్టులు ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, కేదరీ, సురేందర్‌తో పాటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సహకారం

రామగిరి, అక్టోబర్ 02:- కమాన్ పూర్ మండలంలోని పలు కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్, లయన్స్ లైన్స్ క్లబ్ అఫ్ కమాన్ పూర్ వైస్ ప్రెసిడెంట్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు సాయం అందజేశారు. కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల బాపూజీ నగర్ లో నివసించే రాదారపు పుల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా, అలాగే గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన పిజ్జి గిరి సదయ్య కుమారుడు సంజయ్ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ కమాన్ వైస్ ప్రెసిడెంట్ బోనాల వెంకటస్వామి(ఎం జె ఎఫ్), సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ, బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు దండె తిరుపతి, కుక్క హరిప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్, శ్రీకృష్ణ పరమాత్మ భక్తులు శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ దోపిడీకి.. ప్రభుత్వ ఆసుపత్రులే విరుగుడు

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు లేకపోతే.. సామాన్యుడికి వైద్యం ఎలా?
- స్ట్రెచర్ నుంచి ఆపరేషన్ వరకు.. అడుగడుగునా అవస్థలే
- అప్పు చేసైనా ప్రైవేట్ ఆసుపత్రికే
- ఈ దుస్థితికి ముగింపు ఎప్పుడు? కట్కూరి సందీప్

బ్యూరో,: తెలంగాణలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజులు, టెస్టుల పేరుతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారంపై ఇటీవల జరిగిన ప్రెస్‌మీట్, పలు సమావేశాల సందర్భంగా తాను ప్రస్తావించిన అంశాలను ఆరోగ్య శాఖ మంత్రి కూడా బలపరిచారని పెద్దపల్లి పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ కట్కూరి సందీప్ తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి సూచించడం తనకు ఆశ కలిగించిందన్నారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లోని దయనీయ పరిస్థితులను చూస్తే ఆ ఆశకు భిన్నమైన వాస్తవం కనిపిస్తోందని పేర్కొన్నారు. రోగులకు కనీస అవసరాలైన స్ట్రెచర్లు, సెలైన్ స్టాండ్లు కూడా తగిన సంఖ్యలో లేకపోవడం ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. అత్యవసర వైద్యం అందాల్సిన చోటే కనీస పరికరాలు అందుబాటులో లేకపోతే.. పేద రోగి ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. మరోవైపు యురాలజీ, న్యూరాలజీ వంటి కీలక విభాగాల్లో అవసరమైన పరికరాలు లేక ఆపరేషన్లు రోజుల తరబడి నిలిచిపోతున్న పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి స్లాబ్ పెచ్చులూడి రోగులపై పడే పరిస్థితి వచ్చినా పట్టించుకునే నాథుడు లేకపోవడం మరింత ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇలాంటి పరిస్థితులు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తాయని సందీప్ అన్నారు. "ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే వైద్యం దొరుకుతుందనే నమ్మకం లేకపోతే.. సామాన్యుడు అప్పు చేసైనా ప్రైవేట్ ఆసుపత్రి గడప తొక్కాల్సిందే" అని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల ఫీజులపై నియంత్రణతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులను పరికరాలు, మౌలిక వసతులు, వైద్య సేవల పరంగా పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తే ప్రజలు సహజంగానే వాటివైపు మొగ్గుచూపుతారని, తద్వారా ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన పరిస్థితి తగ్గుతుందని అన్నారు. ప్రైవేట్ దోపిడీని తగ్గించాలంటే.. ప్రభుత్వ ఆసుపత్రిని బలపరచాలి. ప్రభుత్వ ఆసుపత్రిని బలపరిస్తేనే.. సామాన్యుడి వైద్య భారం తగ్గుతుంది. అందుకే ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్షణమే అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, వైద్య సేవలను మెరుగుపరచాలని కట్కూరి సందీప్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఖైదీల సంక్షేమ దినోత్సవం

మేడ్చల్, అక్టోబర్ 02: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా సంస్థల ద్వారా అందిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ప్రియాంక ప్రత్యేక అతిథులుగా హాజరై ఖైదీలకు సందేశాన్ని అందించారు. అనంతరం ఖైదీలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా రంగంతోపాటు ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఖైదీలకు అతిథులు బహుమతులు అందజేశారు. తెలంగాణ జైళ్ల శాఖ ఐజీ వై. రాజేష్ కార్యక్రమానికి హాజరై ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. జైళ్ల శాఖ అందిస్తున్న వివిధ సంక్షేమ, పునరావాస సౌకర్యాలను ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యసన విముక్తి కేంద్రాల ద్వారా 'నిషా ముక్త్ భారత్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అవసరమైన ఖైదీలు జైలు కాలంలోనే కాకుండా విడుదల అనంతరం కూడా చికిత్స పొందే అవకాశం ఉందని తెలిపారు. చర్లపల్లి కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి జి.ప్రమోద్ జైలు వార్షిక నివేదికను సమర్పిస్తూ కారాగారంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఉప పర్యవేక్షణాధికారులు ఎ.వెంకటేష్, ఎల్. దేవ్లా, శ్రీను నాయక్, జైలర్లు చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, కె.అనిల్, డిప్యూటీ జైలర్లు, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

నేరెళ్ల గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ధర్మపురి, అక్టోబర్ 2, : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసారపు బాల గౌడ్ మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలు చూపిన అహింసా మార్గం చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. అనంతరం ఉపాధి హామీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో గ్రామసభ ఏర్పాటు చేసి వీబీజీ రామ్ జీ గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లబ్ధిదారులతో మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సర్పంచ్, అధికారులు ముఖాముఖి మాట్లాడారు. పథకం కింద అందుతున్న పనులు, కూలీల సమస్యలు మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబం 125 పని దినాలను తప్పకుండా పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని గ్రామీణ పేదలు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు బాల గౌడ్ ఉప సర్పంచ్ కాసారపు కొమురయ్య వార్డ్ సభ్యులు పాదం శంకర్, మామిడిపల్లి లక్ష్మీ రాజన్న, ఆరే లక్ష్మి రవి, పొలాస మల్లేశం, బోనకంటి రాకేష్, కొదురుపాక మల్లేశం, గండికోట లక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మహిళా సంఘ వి.ఓ.ఏ లు మహిళలు కుల సంఘ పెద్ద మనుషులు, ప్రజలు ఏపీవో సృజన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, నేరెళ్ల గ్రామ ప్రజలు మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరంగల్ విమానాశ్రయ టెర్మినల్‌కు పీవీ పేరు పెట్టాలి

నైస్ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ రాజారావు

మేడ్చల్, అక్టోబర్ 02: మాజీ ప్రధాని, మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు దేశానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా వరంగల్ విమానాశ్రయ టెర్మినల్‌కు ఆయన పేరు పెట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని నైస్ డిజైనర్స్, నైస్ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ రాజారావు కోరారు. గాంధీ జయంతి సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ రాజకీయ, పరిపాలనా చరిత్రలో పీవీ నరసింహారావుకు ప్రత్యేక స్థానం ఉందని రాజారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా వివిధ హోదాల్లో ఆయన అందించిన సేవలు దేశ పాలనా వ్యవస్థపై ప్రభావం చూపాయని పేర్కొన్నారు. ప్రత్యేకించి దేశ ఆర్థిక వ్యవస్థ కీలక దశలో ఉన్న సమయంలో ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావు తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ప్రగతిలో ముఖ్యమైన మార్పులకు దోహదపడ్డాయని రాజారావు అన్నారు. ఆర్థిక, రాజకీయ, పరిపాలనా రంగాల్లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆయన వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం కొనసాగిన పీవీ దేశానికి అందించిన సేవలను గుర్తించి ఆయనకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పీవీ నరసింహారావుకు భాషలపై ఉన్న పరిజ్ఞానం కూడా ఆయన ప్రత్యేకతల్లో ఒకటని రాజారావు తెలిపారు. అనేక భారతీయ భాషలతో పాటు విదేశీ భాషలపై ఆయనకు పట్టు ఉండేదని, సుమారు 17 భాషల్లో సంభాషించగల సామర్థ్యం ఆయనకు ఉండేదని పేర్కొన్నారు. భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడంలో ఈ పరిజ్ఞానం ఆయనకు ఎంతో ఉపయోగపడిందన్నారు. విస్తృతమైన పఠనం, మేధోపరమైన ఆసక్తులు, పరిపాలనా అనుభవంతో పీవీ నరసింహారావు జాతీయ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని చెప్పారు. దేశానికి విశిష్ట సేవలు అందించిన జాతీయ నాయకుల సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని రాజారావు అన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ విమానాశ్రయ టెర్మినల్‌కు పీవీ నరసింహారావు పేరు పెట్టే ప్రతిపాదనను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు చెందిన పీవీ నరసింహారావు దేశ అత్యున్నత పదవిని చేపట్టి జాతీయ స్థాయిలో సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు. విమానాశ్రయ టెర్మినల్‌కు ఆయన పేరు పెట్టడం ద్వారా ఆయన ప్రజా సేవలకు శాశ్వత గుర్తింపు లభించడంతో పాటు, పీవీ నరసింహారావు రాజకీయ, పరిపాలనా ప్రస్థానం గురించి భవిష్యత్ తరాలకు తెలుసుకునే అవకాశం కలుగుతుందని రాజారావు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

మహాత్మా గాంధీ ఆశయాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలి

- హాలియాలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు
- వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్

నల్గొండ, ప్రతినిధి: అక్టోబర్ 2: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హాలియా మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను అనుసరిస్తూ ప్రపంచానికి గొప్ప సందేశాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పోషించిన పాత్ర దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీజీ చూపిన మార్గం నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే మహాత్మా గాంధీకి అందించే నిజమైన నివాళి అని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జయంతి వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, కౌన్సిలర్ల సలహాదారులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

ధర్మపురి ఆవోప ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ధర్మపురి, అక్టోబర్ 2, : ధర్మపురి మండల ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆవోప ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ధర్మపురి మండల ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోప) ఆధ్వర్యంలో గోదావరి తీరంలో ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య ఉపాధ్యాయ మిత్రులకు చిరు సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూరగాయల చంద్రశేఖర్, జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దొంతుల శ్రీధర్, ధర్మపురి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగమళ్ళ శ్రీహిత లను ఆవోప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా ఆవోప ప్రతినిధులు పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను సత్కరించడం ద్వారా వారి సేవలను గౌరవించడంతో పాటు, మరెందరో ఉపాధ్యాయులకు స్ఫూర్తినిచ్చే అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప అధ్యక్షులు ర్స్ రంగ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు జక్కు రవీందర్, ఆర్థిక కార్యదర్శి శ్రీ అక్కనపెల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, మండల పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సాయిని శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్, గుణిశెట్టి రవీందర్, గందే శ్రీనివాస్, జొన్నల విజయ్, కొండ వినయ్ కూరగాయల సంతోష్, జక్కు దేవేందర్ చెట్ల మహేష్, చాద శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మ, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడు అదృశ్యం

మేడ్చల్, అక్టోబర్ 02: అప్పులు ఎక్కువయ్యాయని కుటుంబ సభ్యులకు వాట్సాప్ వీడియో కాల్‌లో చెప్పి వెళ్లిపోయిన యువకుడు అదృశ్యమైన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మౌలాలి హెచ్‌బీ కాలనీ కైలాసగిరికి చెందిన ఎర్రవెల్లి అనిల్‌కుమార్ (31) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 1 రాత్రి కుటుంబ సభ్యులకు వాట్సాప్ వీడియో కాల్ చేసి అప్పులు ఎక్కువయ్యాయని, తాను వెళ్లిపోతున్నానని చెప్పి వెళ్లిపోయాడు. అనంతరం అతని ఆచూకీ తెలియకపోవడంతో సోదరుడు ఎర్రవెల్లి వినోద్ అక్టోబర్ 2న కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనిల్‌కుమార్ ఎత్తు సుమారు ఐదు అడుగులు, బరువు 50 కిలోలు, సాధారణ ఛాయ కలిగి ఉంటాడని, తెలుగు మాట్లాడతాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక సేవలో ముందుకు సాగుతున్న సింగరేణి యువ బలగం

- నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ
- వైద్య చికిత్సలకు భారమై ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థికంగా చేయూత
- నేడు సింగరేణి కమ్యూనిటీ హాల్ లో మెగా రక్తదాన శిబిరం
- సింగరేణి యువ బలగం మూడు సంవత్సరాల సేవా ప్రస్థానం

రామగిరి, అక్టోబర్ 02:- నెలకు 100 -ఆపదలో అండ, సేవే మా గుణం- ఐక్యతే మాకు ఆభరణం అనే నినాదంతో రామగుండం రీజియన్ లో సింగరేణి యువ కార్మికులు ఏర్పాటు చేసుకున్న సింగరేణి యువబలగం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మూడు సంవత్సరాల ప్రస్థానాన్ని కొనసాగించింది. ఈ మూడు సంవత్సరాల కాలంలో సింగరేణి యువ బలగం సభ్యులు తమ వంతు బాధ్యతగా సమాజంలోని పేదలు, నిరుపేద కుటుంబాలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా 130 పేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. అలాగే పేద కుటుంబానికి చెందిన మహిళ వివాహానికి ధన సహాయం అందించడంతో పాటు, రోడ్డు ప్రమాదంలో గాయపడి లేదా ఇతర కారణాలవల్ల ఆసుపత్రుల్లో ఉండి కనీసం బిల్లులు చెల్లించలేని కడు నిరుపేదలలో పలువురికి వారి అవసరాన్ని బట్టి ధనరూపంలోనూ, వస్తురూపంలోనూ సహాయం అందించారు. యువ బలగం సభ్యులలో వారి పెళ్లి రోజు లేదా పిల్లల జన్మదినశీ సందర్భంగా గాని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కానీ ఇతర కారణాల వల్ల నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించి వారిని ఆదుకోవడంతోపాటు ఆత్మసంతృప్తితో వేడుకలను నిర్వహించుకున్నారు. ఇవే కాకుండా పర్యావరణ పరిరక్షణలో చేయూతగా మొక్కలు నాటడం మరియు ఖాళీ ప్రదేశాలలో సీడ్ బాల్స్ వేయడం లాంటివి కార్యక్రమాలు నిర్వహించారు. బ్లడ్ డోనర్స్ అనే ఒక ఆప్ ను రూపొందించి అందులో ఎక్కువ మంది గ్రూపు సభ్యుల వివరాలను బ్లడ్ గ్రూపులను తెలియపరచి చాలామందికి వివిధ ప్రాంతాలలో రక్తాన్ని అందేలా చేసిన సందర్భాలు ఉన్నాయి. అవసరంలో ఉన్న అనేక కుటుంబాలకు వివిధ రకాలుగా సహాయం చేస్తూ సింగరేణి యువ బలగం తన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోంది. ఈ సేవా ప్రస్థానంలో ఒక్కరు లేదా ఇద్దరి కృషి మాత్రమే కాకుండా, సింగరేణి యువ బలగం సభ్యులందరి సహకారం, ఆదరణ, అభిమానం, ఐక్యతతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని సభ్యులు తెలిపారు. నేడు మెగా రక్తదాన శిబిరం దీంట్లో భాగంగానే మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 3 శనివారం రోజున సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఉదయం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. దీనికోసం జనరల్ మేనేజర్లు ప్రాజెక్ట్ అధికారులు వివిధ యూనియన్ల నాయకులను ప్రత్యేకంగా ఆహ్వానించి యువ బలగం సభ్యులు మరియు వారి మిత్రబృందం పెద్ద మొత్తంలో రక్తదానాన్ని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇట్టి రక్త సేకరణ జరుగుతుందని వివరించారు. రాబోయే రోజుల్లో కూడా పేదలు, ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సింగరేణి యువ బలగం కృషి చేస్తుందని తెలిపారు. "సేవే మా గుణం -- ఐక్యతే మా ఆభరణం" అనే స్ఫూర్తితో సమాజ సేవలో సింగరేణి యువ బలగం తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.

కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం...

- కుల అసమానతలు లేని సమాజం కొరకు పోరాడుదాం
- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి ప్రతినిధి : కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ సిఐటియు కార్యాలయం ఎదుట సంఘం జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. 62 రకాల కుల వివక్షలను వెలుగులోకి తెచ్చిన ఉద్యమం... 1998 అక్టోబర్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 62 రకాల కుల వివక్ష రూపాలు వెలుగులోకి వచ్చాయని నాగార్జున తెలిపారు. ఈ వివక్షలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగి, వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి 106 ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద నిధుల కేటాయింపు, దళితుల స్మశాన వాటికలకు భూమి కేటాయింపు వంటి అంశాల్లో సంఘం పోరాటాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలుతోపాటు దళితులు, గిరిజనులు, పేదల హక్కుల కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. అయినప్పటికీ నేటికీ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. భూమి, గట్టు వంటి వివాదాల్లోనూ దళితులు వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించాలి -కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రవణ్ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు నాణ్యమైన భోజనం, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ డిమాండ్ చేశారు. హాస్టళ్ల నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించకుండా విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించాలని కోరారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కూడా కార్మికులపై ఒక రకమైన వివక్ష చూపెడుతున్నాయని, కుల వివక్షకు తోడు పేదరికం, నిరుద్యోగం దళితుల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నాయని తెలిపారు. దేవాలయాల్లో ప్రవేశం నుంచి ఉద్యోగ ప్రదేశాల వరకు వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సూరజ్, ఖాజా, బన్నీ, వేల్పుల భాస్కర్, నాగేష్, సంధి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా... గాంధీ జయంతి వేళ ప్రత్యేక గ్రామసభలు...

రామగిరి, అక్టోబర్ 02:- గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా గాంధీ జయంతి సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి కేవలం స్వచ్ఛతా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి గ్రామాభివృద్ధి ప్రణాళికలను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించడమే ఈ గ్రామసభల ప్రధాన లక్ష్యం అని జడ్పీ సీఈఓ కే .నరేందర్ అన్నారు. రామగిరి మండలం లోని సుందిళ్ల గ్రామ పంచాయతీ లో నిర్వహించిన గ్రామ సభకు సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా జడ్పీ సీఈఓ కే .నరేందర్ హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామం తన అవసరాలను తానే గుర్తించి, తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే విధంగా ఈ సభలను నిర్వహించనున్నారు. అక్టోబర్ 2న గ్రామాల్లో చీపురు పట్టి పరిశుభ్రతకు శ్రీకారం చుట్టడంతో పాటు, గ్రామ భవిష్యత్తుకు ప్రణాళికా రచన చేసేందుకు అడుగులు పడనున్నాయి. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధన దిశగా ఈ గ్రామసభలు కీలకం కానున్నాయి. ఒకరోజు శుభ్రం చేసి వదిలేయడం కాకుండా, శాశ్వత పరిష్కారాలకు, దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ సభలు పునాది వేయనున్నాయి. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ గ్రామం ఎలా ఉండాలో ఆలోచించే అవకాశం ఈ సభల ద్వారా కలుగుతుంది. ప్రభుత్వ పథకాలు, సంస్కరణలు, సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడానికి అవగాహనా పెంపొందించడానికి ముఖ్య మైన వేదిక గ్రామ సభ అని తెలిపారు. వీబీ జి రాం జి లో 375 పనులలో 4 కేటగిరులకు సంభందించి .జలవనరులకు సంభందించి- 128 పనులు, గ్రామ మౌలిక వసతుల కల్పన కు సంభందించి -111 పనులు, జీవనోపాదికి సంభందించి- 99 పనులు, విపత్తు నివారణా కార్యక్రమం లో భాగముగా చేపట్టాల్సిన పనులు- 37 ఉన్నట్లు వాటిలో గ్రామనికి అవసరమైన పనులను గుర్తించి గ్రామ సభ ఆమోదము పొందాలని సూచించడం జరిగింది. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగముగా 4 రకాలుగా చెత్తను వేరుచేసే విధానం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వీబీ జి రాం జి రిఫార్మ్ ఉత్సవ్ నిర్వహణ లో భాగముగా రి ఫార్మ్ ఉత్సవ్ నిర్వహణలో భాగముగా ఎనిమ్మిది అంశాలను చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజా రాణి, 2టౌన్ సీఐ ప్రసాద్, సర్పంచ్ నరేందర్, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాలకవర్గ సభ్యులు గ్రామ స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధి పేరుతో విదేశీ పర్యటనలా?

- జపాన్, ఆస్ట్రేలియా టూర్ల ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: డా. జే. బాబులాల్

(తారా జ్యోతి): తెలంగాణ క్రీడా రంగంలో క్రీడాకారుల సమస్యలు, స్టేడియాల్లో మౌలిక వసతుల కొరతపై దృష్టి సారించాల్సిన సమయంలో అధికారుల విదేశీ పర్యటనలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలంగాణ క్రీడాకారుల సంక్షేమ సంఘం ఆరోపించింది. క్రీడల అభివృద్ధి పేరుతో చేపడుతున్న విదేశీ పర్యటనల ఖర్చులు, వాటి వల్ల రాష్ట్ర క్రీడాకారులకు కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని సంఘం డిమాండ్ చేసింది. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ కు సంబంధించిన జపాన్ పర్యటనపై సంఘం అధ్యక్షుడు డా. జే. బాబులాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని స్టేడియాల్లో కనీస సౌకర్యాలు, క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలు అందుబాటులో లేని పరిస్థితుల్లో విదేశీ పర్యటనలకు ప్రజాధనం ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అయితే, జపాన్ పర్యటనపై వచ్చిన అధికారిక వివరాల ప్రకారం.. క్రీడా మంత్రి వకిటి శ్రీహరి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందం ఆసియా క్రీడల నిర్వహణ, అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక వసతులు, శిక్షణా సదుపాయాలను అధ్యయనం చేసేందుకు జపాన్‌కు వెళ్లినట్లు సమాచారం. ఖర్చుల వివరాలు వెల్లడించాలి. జపాన్ పర్యటనతో పాటు గతంలో జరిగిన ఆస్ట్రేలియా తదితర విదేశీ పర్యటనలకు ఎంత ప్రజాధనం ఖర్చయిందో పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని డా. బాబులాల్ కోరారు. ఆయా పర్యటనలకు సంబంధించిన జీవోలు, ఖర్చుల వివరాలు, పర్యటించిన అధికారుల పేర్లు, పర్యటనల ఉద్దేశాలు, వాటి ద్వారా తెలంగాణ క్రీడారంగానికి వచ్చిన ప్రయోజనాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆధ్వర్యంలోని స్టేడియాల్లో క్రీడాకారులు, విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు, షూటింగులు తదితర కార్యక్రమాల ద్వారా వస్తున్న ఆదాయం ఎంత? ఆ నిధులను ఏ విధంగా ఖర్చు చేస్తున్నారు? అనే వివరాలను కూడా అధికారిక వెబ్‌సైట్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని కోరారు. 33 జిల్లాల్లో స్టేడియాలను అభివృద్ధి చేయాలి. విదేశీ పర్యటనలకు వెచ్చిస్తున్న నిధులను రాష్ట్రంలోని క్రీడాకారుల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి మళ్లించాలని డా. బాబులాల్ సూచించారు. 33 జిల్లాల్లోని స్టేడియాలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులకు అవసరమైన కిట్లు, శిక్షణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. మూడు ప్రధాన డిమాండ్లు జపాన్, గత ఆస్ట్రేలియా పర్యటనలకు సంబంధించిన పూర్తి ఖర్చులు, జీవో నంబర్లు, పర్యటించిన వారి వివరాలను బహిర్గతం చేయాలి. స్టేడియాల్లో వసూలైన ఫీజులు, షూటింగులు తదితర మార్గాల్లో వచ్చిన ఆదాయం--వ్యయ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. విదేశీ పర్యటనలపై సమీక్ష జరిపి, క్రీడాకారుల సంక్షేమం, స్టేడియాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజాధనం వినియోగంపై ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలని, తమ డిమాండ్లపై తక్షణమే స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలంగాణ క్రీడాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డా. జే. బాబులాల్ హెచ్చరించారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి, అక్టోబర్ 02:- రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో ఉపాధి గ్రామసభ జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను చేపట్టే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఉపాధి హామీ)లో చర్చించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలు, కూలీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. కూలీలకు నిరంతరం పని కల్పించడం, గ్రామంలో పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, కాలువల అభివృద్ధి, గ్రామ రహదారుల అభివృద్ధి తదితర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. అలాగే చేపట్టబోయే పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేసి, పనుల్లో పారదర్శకత పాటించాలని అధికారులు సూచించారు. కూలీలు పనికి హాజరయ్యే విధానం, కూలి చెల్లింపులు, పనుల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను తెలియజేసి అవసరమైన పనులను సూచించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామ సభలో వచ్చిన సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఉపాధి హామీ పనుల ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు బత్తుల రాజమణి రమేష్, కెక్కర్ల ఉషా అశోక్, పున్నం మనితేజ, కలవేన రవి, స్థానిక నాయకులు కొండు అంజన్న, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన గాంధీ జయంతి వేడుకలు

రామగిరి, అక్టోబర్ 02: కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం మహాత్మ గాంధీ 157 క్యాన్సి వేడుకలు నిర్వహించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకల నిర్వహించారు. వివిధ గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మహాత్ముడు స్వాతంత్రోద్యమంలో చేసిన ఉద్యమాన్ని పలువురుకృష్ణ, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, పొన్నగంటి కుమార్, బొంగుని సదయ్య గౌడ్, జంగిలి పోచాలు, పోల్ దాసరి వనిత సాయి కుమార్ గుమ్మడి శ్రీనివాస్ తదితరులు గ్రామపంచాయతీ ల వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఎస్సై కొట్టే ప్రసాద్, మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి, మల్యాల రామచంద్రం గౌడ్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, పిల్లి రాజు, బూస శ్రీనివాస్, గడప కృష్ణమూర్తి, మల్యాల మహేష్, సయ్యద్ ఇక్బాల్, సుతారి రాజేందర్ ,వెంగలి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ సేవలు చిరస్మరణీయం...

దూలపల్లి, అక్టోబర్ 2: దూలపల్లి డివిజన్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి మార్గాల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన గాంధీజీ సేవలు చిరస్మరణీయమన్నారు. సమానత్వం, సోదరభావం, స్వచ్ఛత, సేవాభావం వంటి ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దూలపల్లి డివిజన్ అధ్యక్షుడు బైరి శివకుమార్ గౌడ్, డప్పు నరేందర్, గడ్డం ప్రసన్నకుమార్, చింతల నాగరాజు, చందర్ నాయక్, రహీం, విజయ్, ఐలేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దూలపల్లిలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు..

స్వచ్ఛ భారత్‌తో పరిశుభ్రతపై అవగాహన..

దూలపల్లి, అక్టోబర్ 2,: జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను దూలపల్లి డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు బురుగుబావి దుర్గా నేతృత్వంలో గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. పరిశుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమానికే పరిమితం కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలని నాయకులు పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన అహింస, సత్యం, పరిశుభ్రత మార్గాలను, లాల్‌బహదూర్ శాస్త్రి అందించిన సరళత, దేశభక్తి, కర్తవ్యనిష్ఠను నేటి తరానికి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, స్వచ్ఛమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బురుగుబావి అశోక్, చింతల నరసింహ, చింతల సత్యనారాయణ, బురుగుబావి నర్సింగరావు, దుర్గం శేఖర్, దుర్గం కుమార్, గరిసె అశ్విన్, గంగయోల శివుడు, గొర్రెంకల భాస్కర్, గొర్రెంకల శ్రీశైలం, బురుగుబావి మహేష్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

● సత్యం, అహింస, శాంతి మార్గాల్లో నడవాలని సర్పంచ్ మెండే ముత్యాలు పిలుపు

నల్గొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 2 నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మెండే ముత్యాలు మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసి, సత్యం, అహింస, శాంతియుత పోరాటం అనే ఆయుధాలతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహోన్నత నాయకుడు గాంధీజీ అని కొనియాడారు. సాధారణ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేసి, కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని సర్పంచ్ పేర్కొన్నారు. హింసకు తావులేకుండా శాంతియుత మార్గంలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని గాంధీజీ ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, పరిశుభ్రత, గ్రామ స్వరాజ్యం వంటి మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడం, గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి

చేయాలని సర్పంచ్ మెండే ముత్యాలు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో గాంధీజీ ఆశయాలపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఆశా వర్కర్ వంగూరి సైదమ్మ, గ్రామ పెద్దలు తుంగతుర్తి సోమయ్య, ఇస్రం ఏడుకొండలు, ముత్తయ్య, ముత్యాలు, సైదులు, రావుల సాంబయ్య, ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి, ఇరుమాది నర్సిరెడ్డి, జూపల్లి మల్లయ్య, జూపల్లి వెంకన్న, లింగంపల్లి జగన్, మట్టా రెడ్డి, ఐయితబోయిన బాలకృష్ణమ్మ, తెల్కపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..

కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

సత్యం, అహింస మార్గంలో గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి

పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : సత్యం, అహింస మార్గంలో గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై తాజా మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సత్యాగ్రహాన్ని ఆయుధంగా, అహింసను మార్గంగా ఎంచుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటి ఉద్యమాల ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. కుల, మత భేదాలకు అతీతంగా సమాజ ఐక్యత కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్‌ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.

మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్దకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

మహాత్మా గాంధీ చూపిన మార్గంలో పయనిద్దాం

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

రామగిరి, అక్టోబర్ 02:- రామగిరి మండలంలోని భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..గాంధీజీ చూపిన సత్యం, అహింస, ఐక్యత మార్గాల్లో మనమంతా నడుద్దాం, దేశ నిర్మాణంలో కార్మికుల శ్రమ ఎంతో కీలకం మన హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగుతూ, ప్రతి కార్మికుడి గౌరవం భద్రత కోసం కలిసి పని చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, వెంగళ రాములు, తన్నీరు విష్ణువర్ధన్, గాదే సారయ్య, బనుక అంజయ్య, పిల్లలమర్రి సంతోష్, ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం

స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత: రవికుమార్ యాదవ్

రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ చేపట్టిన సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులు, సిబ్బందితో రవికుమార్ యాదవ్ మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో మాట్లాడి, అవసరమైతే పోరాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. స్వచ్ఛతను ఒక్కరోజు కార్యక్రమానికే పరిమితం చేయకుండా ప్రతిరోజూ బాధ్యతగా పాటించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను జీవన విధానంలో భాగంగా చేసుకున్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పద్మ, జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, డివిజన్ అధ్యక్షుడు కరణ్ గౌడ్, సీనియర్ నాయకులు ఓబుల్ రెడ్డి, ఎల్లారెడ్డి, రమేష్ యాదవ్, పట్టాభిరామ్, కిషన్, భాస్కర్ రెడ్డి, ఆమని, సరోజ రెడ్డి, లక్ష్మి, క్రాంతి సాగర్, దయాకర్, కృష్ణ, సుబ్బయ్య, ఎం.ఎస్. రెడ్డి తదితర స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్

రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ కార్యక్రమాల్లో పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. మదీనగూడ డివిజన్‌లోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మక్త మహబూబ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు గుండె దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా మియాపూర్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. సమాజ సేవలో ముందుండే పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ రక్షణ సేన నాయకులు గుండె దయానంద్ ముదిరాజ్, కుమార్ కురుమ, విష్ణుచారి, ప్రవీణ్, రాంభూపాల్ రెడ్డి, చంటి, నవీన్, స్వామి గౌడ్, సూర్య ప్రకాష్, లక్ష్మి, మాధవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ హోటల్ గదిలో పీజీ వైద్య విద్యార్థిని అనుమానాస్పద మృతి

రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : 27 ఏళ్ల పీజీ వైద్య విద్యార్థిని కొమటి స్రిజన హోటల్ గదిలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు. హనుమకొండలో మొదటి సంవత్సరం పీజీ పీడియాట్రిక్స్ చదువుతున్న స్రిజన సెప్టెంబర్ 30న హైదరాబాద్‌కు వచ్చిన అనంతరం కనిపించకుండా పోయారు. ఆమె మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు మియాపూర్‌లోని హోటల్ గ్రాండ్ బ్రోచిల్‌కు చేరుకుని 502వ గదిని గుర్తించారు. స్పేర్ కీతో గది తలుపు తెరిచి చూడగా మంచంపై స్రిజన మృతదేహం కనిపించింది. మృతురాలి తండ్రి కె. భూమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రవి కుమార్ అనే వ్యక్తి గతంలో స్రిజన బంగారు గొలుసును తీసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వ్యాపారం

నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..

పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో,

ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు

ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల డీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.

ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ప్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.

పర్యాటకులకు శుభవార్త..

ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్

ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హోల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం

టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇది తాగితే ఆ సమస్యలన్నీ మటాష్

రోజూ మన డైట్‌లో అల్లం భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం మీ టీతో పాటు ఆహారం రుచిని పెంచుతుంది. అయితే మీరు ఎప్పుడైనా అల్లం నీళ్లు తాగారా? ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి అల్లం నీరు తాగడం సులభమైన మార్గం. ఆయుర్వేదంలో అల్లం ఔషధ గుణాలకు ప్రసిద్ధి. పురాతన వైద్యంలో అల్లం అనేక వ్యాధులను నయం చేయడానికి ఒక మూలికగా ఉపయోగించారన్న విషయం తెలిసిందే కదా..! అల్లంలో శరీరానికి అవసరమైన విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, క్రోమియం వంటి పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా

ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగితే అల్లం వల్ల కలిగే ప్రయోజనాలన్నీ శరీరానికి అందుతాయి. అవెంటో ఇప్పుడు తెలసుకుందాం 1. బరువు తగ్గుతారు ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కొవ్వును వేగంగా కరిగించడంలో సహాయపడుతుంది. మీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఉపయోగపడుతుంది 2. షుగర్ బాధితులకు ప్రయోజనకరం: ఖాళీ కడుపుతో అల్లం నీరు తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే, రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా ఉంటుంది. ఇది మధుమేహం వల్ల వచ్చే సమస్యల నుండి బయటపడటానికి సహాయపడుతుంది. 3. చర్మానికి మేలు చేస్తుంది: అల్లం నీరు శరీరంలో పేరుకుపోయిన మురికి, టాక్సిన్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. చర్మంపై దద్దుర్లు, మొటిమలు, ముడతలు వంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తాన్ని సహజంగా శుద్ధి చేయడంలో యూజ్ అవుతుంది 4. ఇన్‌ఫ్లమేటరీ సమస్యలు దూరం : అల్లం శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. అల్లం వాపును కలిగించే సూక్ష్మజీవులు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. 5. పొట్టకు మేలు చేస్తుంది: ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీని కారణంగా, అజీర్ణం, మలబద్ధకం, ఉబ్బరం, వాంతులు, విరేచనాలు, వికారం వంటి సమస్యలను తొలగించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అదనంగా, అల్లం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీని వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఇదేం చేస్తుందిలే అని చీప్‌గా చూడకండి.. ఆ సమస్యలకు పవర్‌ఫుల్ వెపన్.. డైలీ జ్యూస్ తాగితే..

ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించాలని.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. ఆరోగ్యానికి మేలు చేసే దుంపల్లో బీట్‌రూట్ ఒకటి.. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వాస్తవానికి బీట్ రూట్‌ను సలాడ్‌గా తీసుకుంటారు. కొందరు బీట్ రూట్ మామూలుగా తింటే.. మరికొందరు జ్యూస్ చేసుకుని తాగుతారు. బీట్‌రూట్‌లో ఐరన్, సోడియం, సెలీనియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం అనేక వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది.. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉండటమే కాకుండా కొవ్వు మొదలైన వాటిని తగ్గించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకే బీట్ రూట్ ను తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు. బీట్ రూట్ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి.. బ్లడ్ ప్రెజర్ కంట్రోల్: బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో నైట్రేట్ ఉండటం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. బరువు నియంత్రణ: బీట్‌రూట్ రసంలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల రోజంతా శరీరానికి శక్తి లభిస్తుంది. కాలేయానికి మేలు చేస్తుంది: బీట్‌రూట్‌లోని బీటైన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కాలేయంలో కొవ్వు ఆమ్లాలు పేరుకుపోకుండా చేస్తుంది. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది: బీట్‌రూట్‌లో పొటాషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలోని కండరాలు, నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. గుండెకు మేలు చేస్తుంది: బీట్‌రూట్ రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే శరీరంలో ప్లాస్మా నైట్రేట్ స్థాయిలను పెంచుతుంది. ఇది శరీరం స్టామినాను పెంచుతుంది. క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది: బీట్‌రూట్ రసంలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది క్యాన్సర్ ప్రమాదం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది.

వామ్మో.. రక్తహీనతతో బాధపడుతున్నారా..? డేంజర్ జోన్ నుంచి బయటపడాలంటే ఇలా చేయండి

ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తోంది.. ముఖ్యంగా పేలవమైన జీవనశైలి, అనారోగ్యమైన ఆహారం.. పని ఒత్తిడి.. ఇవన్నీ రోగాల బారిన పడేలా చేస్తున్నాయి. శరీరానికి కావలసిన పోషకాలు, విటమిన్లు అందకపోతే.. ప్రమాదంలో పడినట్లే.. అందుకే.. తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలంటున్నారు వైద్య నిపుణులు.. అయితే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీ శరీరంలో తగినంత ఐరన్ ఉండటం చాలా ముఖ్యం. ఇనుము లోపం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా పాడు చేస్తుంది. శరీరంలో విటమిన్లు పుష్కలంగా ఉండటానికి కొన్ని ఆహారాలను తీసుకోవాలి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఇవి తినండి.. దానిమ్మ: శరీరంలో విటమిన్లు, ఖనిజాలు ఉండటం చాలా ముఖ్యం. వీటి లోపం వల్ల అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయి. శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు, చాలా బలహీనత ఉంటుంది. ఐరన్ లోపం ఉన్నవారు ఆహారంలో దానిమ్మను చేర్చుకుంటే చాలా మంచిది.. దీనివల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడొచ్చు.. గుడ్డు: ఐరన్ లోపం ఉన్నవారు ఉదయం అల్పాహారంగా కూడా గుడ్లు తీసుకోవాలి. గుడ్లలో మంచి మొత్తంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఐరన్ ఉంటాయి. దీని వల్ల శరీరంలో ఐరన్ లోపం ఏర్పడదు.. గుడ్లలో విటమిన్ డి కూడా లభిస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారు తప్పనిసరిగా గుడ్లు తినాలి. రెగ్యులర్ గా మీ ఆహారంలో ఒక గుడ్డును చేర్చుకోండి.. బీట్‌రూట్: రోజూ బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మీ శరీరంలోని రక్తహీనత తొలగిపోతుంది. ఇనుము లోపం నయమైతే, అనేక వ్యాధులు కూడా నయమవుతాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించవచ్చు.. బీట్‌రూట్ తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. ఇది మీ కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో కూడా చాలా సహాయపడుతుంది. పాలకూర: పాలకూరలో కూడా ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. పాలకూరలో కాల్షియం, సోడియం, ఖనిజ లవణాలు, క్లోరిన్, ఫాస్పరస్, అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరాన్ని ఇనుము లోపం నుంచి దూరంగా ఉంచుతాయి. ఇంకా ఒత్తిడిని తగ్గించడం ద్వారా మీ శరీరాన్ని రిలాక్స్ చేయడంలో కూడా ఇవి సహాయపడతాయి. పండ్లు కూరగాయలు: తాజా పండ్లు, కూరగాయలు మీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. తాజా, పండ్లు కూరగాయల్లో ఐరన్ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. కావున వీటిని ప్రతిరోజూ తింటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు..

గుడ్లలో కంటే ఎక్కువ ప్రోటీన్ కావాలా..? అయితే ఈ పప్పులను తినండి.. ఇక నో టెన్షన్..

శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుకోవడానికి విటమిన్లు, మినరల్స్‌తో పాటు ప్రొటీన్లు కూడా చాలా అవసరం. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. అయితే, శరీర అభివృద్ధి నుంచి రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రొటీన్ తోపాటు విటమిన్లు చాలా సహాయపడతాయి. ప్రోటీన్ మూలాలలో ఒకటి గుడ్లు.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ రోజుకు కనీసం 1 గుడ్డు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, తృణధాన్యాల్లో (పప్పులు) గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయి. అయితే, చాలామంది గుడ్లు తినరు లేదా మాంసాహారం తీసుకోరు.. అలాంటి వారికి ప్రొటిన్ లోపం ఉంటుంది.. అలాంటి వారు శరీరంలో ప్రోటీన్ స్థాయిలను నిర్వహించడానికి వారు పప్పులను తినవచ్చు. కొన్ని పప్పుల్లో గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పప్పులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని అన్నం లేదా రొట్టెలతో తినవచ్చు. పప్పు చాలా మందికి సులభంగా జీర్ణం కాదు. అలాంటప్పుడు పప్పు చారు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. పప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. కందిపప్పు, మసూర్ పప్పు, పెసర పప్పులో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని చెబుతున్నారు. కాబట్టి తల్లులు, అమ్మమ్మలు ఉపవాసం ఉన్నప్పుడు, శనగపప్పు ఉడకబెట్టి తింటారు. తద్వారా శరీరంలో ప్రోటీన్ లోపం ఉండదు. ముఖ్యంగా పెసర పప్పు కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. కాబట్టి డైట్‌లో ఉన్నవారు కూడా పెసరపప్పు తింటే ప్రొటీన్ లెవెల్స్ అదుపులో ఉంటాయి జిమ్, యోగా లేదా ఇతర శారీరక శ్రమలలో పాల్గొనే వారికి పెసరపప్పు, కందిపప్పు, శనగల మొలకలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఇందులో అధిక ప్రొటీన్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ తగినంత మొత్తంలో ఉంటాయి. ఇంకా వీటిని కూరగా లేదా.. ఉడకబెట్టుకుని కూడా తినవచ్చు.. అందుకే డైలీ ఒక కప్పు పప్పును తింటే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

రొమాన్స్ పండు.. ఉదయాన్నే పరగడుపున తింటే ఆ సమస్యలకు చెక్ పెట్టినట్లే.. ట్రై చేయండి..



ప్రస్తుత కాలంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యంపై దృష్టిసారించడం మంచిది.. అందుకే ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి పండ్లలో కర్బూజ ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే, ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినాలి.. ముఖ్యంగా పరగడుపున (ఖాళీ కడుపుతో) తింటే చాలా మేలు జరుగుతుంది. కర్బూజ ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. కర్బూజను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. దీనిలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంద. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో కూడా సహాయపడుతుంది. రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే చాలా ప్రయోజనాలను పొందవచ్చు. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు మొదలవుతాయి. అజీర్తి, మలబద్దకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, అలాంటివి తగ్గించి.. తేలికపాటి వస్తువులను అంటే సులభంగా జీర్ణమయ్యే వాటిని తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కావున కర్బూజను తినడం చాలా మంచిది. కంటి సంబంధిత సమస్యలు: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా నయమవుతాయి. విటమిన్ ఎ బీటా కెరోటిన్ కర్బూజలో లభిస్తుంది. ఇది మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా మీకు చాలా సహాయపడుతుంది. లైంగిక సమస్యల నుంచి ఉపశమనం: కర్బూజలోని విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.. వాటి నుంచి బయటపడేందుకు నిత్యం పలు రకాల మందులు వాడుతుంటారు. అలాంటి వారు రోజూ పుచ్చకాయను తీసుకుంటే.. కిడ్నీల్లో రాళ్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు..

ఒక్కటి.. ఒకే ఒక్కటి.. పడుకునే ముందు అరటిపండు తింటే ఏమవుతుందో తెలుసా..?

అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. ఎప్పటికీ అందుబాటులో ఉండే అరటిపండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అరటిపండులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫైబర్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. అందుకే.. ఆరోగ్యానికి మేలు చేసే అరటిపండును తింటే.. శరీరానికి అనేక ప్రయోజనాలను కలుగుతాయని పేర్కొంటున్నారు.. అయితే, పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర, జీర్ణక్రియతోపాటు మొత్తం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. నిద్రపోయే ముందు అరటిపండును తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్‌గా.. మెలటోనిన్‌గా మారుతుంది. ఇవి నిద్రను నియంత్రించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్‌మిటర్‌లు. కండరాల సడలింపు: అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. ఇవి కండరాలను సడలించే లక్షణాలకు ప్రసిద్ధి చెందిన ఖనిజాలను కలిగి ఉంటాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి, మరింత ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: పడుకునే ముందు ఒకటి తినడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే అవాంతరాలను నివారించవచ్చు. ఆకలి బాధను నివారిస్తుంది:అరటిపండ్లు ఫైబర్ కు మంచి మూలం.పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల రాత్రి సమయంలో ఆకలి బాధలను నివారిస్తుంది. నిరంతరాయంగా నిద్రపోయేలా చేస్తుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.. అరటిపండ్లు విటమిన్లు సి, బి6, పొటాషియం, మాంగనీస్ వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి.పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ శరీరానికి ఈ పోషకాలు అందుతాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

Printed, Published & Owned by Dr. JBL, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S), RNI NO. APTEL/2006/19056